

4న నీట్

- నగరంలో 16 పరీక్ష కేంద్రాలు
- 5,000 మంది విద్యార్థులు
- మధ్యాహ్నం 2 గంటల నుంచి పరీక్ష
- విద్యార్థులు గంట ముందే హాజరవ్వాలి
- ఒంటిగంటకల్లా గేట్లు మూసివేత

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలల్లో బ్యాచిలర్ డిగ్రీ (ఎంబీబీఎస్)లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న 'నీట్' ఈనెల నాలుగో తేదీన నగరంలోని 16 కేంద్రాల్లో జరగనున్నది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ ప్రవేశ పరీక్షకు సుమారు ఐదు వేల మంది హాజరుకానున్నారు. మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు జరగనున్న పరీక్షకు హాజరుకాబోయే అభ్యర్థులను ఉదయం 11 నుంచి కేంద్రాలకు అనుమతిస్తారు. ఒంటి గంట తరువాత కేంద్రాల గేట్లు మూసివేస్తారు. అంటే గంట ముందే కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలి.

నగరంలో వీఎస్ కృష్ణా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాల, కంచరపాలెం కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఏయూలో ఆర్ట్స్ కళాశాల, ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్

... మిగతా 6వ పేజీలో

94.96 శాతం మందికి పింఛన్లు పంపిణీ

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం సామాజిక పింఛన్ల పంపిణీ జరిగింది. జిల్లాలో 1,59,581 మందికిగాను 1,51,539 మందికి (94.96 శాతం) రూ.65.94 కోట్లు పంపిణీ చేశారు. నాలుగు గ్రామీణ మండలాల్లో 26,404 మందికిగాను 25,231 మందికి, నగరంలో 133,177 మందికిగాను 126,308 మందికి పింఛన్లు అందజేశారు. మిగిలిన వారికి శుక్ర, శనివారాల్లో పింఛన్ల బట్వాడా ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులోని లేకపోయినా వచ్చే రెండునెలల తరువాత పింఛన్లు తీసుకునే అవకాశం కల్పించారు.



సింహగిరిపై మెట్ల వద్ద గోడ నిర్మించకముందు...(ఫైల్ ఫొటో)



ఈ గోడే కూలిపోయింది...(ఫైల్ ఫొటో)



బుధవారం తెల్లవారుజామున కూలిన గోడ (ఫైల్ ఫొటో)

ఆద్యంతం గందరగోళం

అనుభవం లేని అధికారులతో చందనోత్సవం

- ఉత్సవానికి 50 రోజుల ముందే సెలవుపై వెళ్లిన ఈఓ
- ఇన్‌చార్జి ఈఓగా సుబ్బారావు నియామకం
- చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ బాధ్యతల నుంచి తప్పుకున్న సీనియర్ అధికారి భ్రమరాంబ
- మరొకరిని నియమించినా ఎటువంటి బాధ్యతలు అప్పగించని వైనం
- ఒకే ఒక సమావేశంతో సరిపెట్టేసిన మంత్రుల కమిటీ
- కొండపైనే ఉన్నా ఘటనా స్థలి వద్దకు రాని రెవెన్యూ మంత్రి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సింహాచలం చందనోత్సవం ఏటా వివాదాస్పదంగా మారుతోంది. ఈ విషయం అందరికీ తెలుసు. ఈసారి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావించి అదే విషయాన్ని దేవదాయ శాఖ పెద్దలకు చెప్పింది. నలుగురు మంత్రులతో కమిటీని వేసింది. అయితే ఇక్కడ ఉత్సవానికి ముందు అనేక మార్పులు, సర్దుబాట్లు జరిగిపోయాయి.

ఆలయ ఈఓగా వ్యవహరిస్తున్న త్రినాథ్ అమెరికా వెళతానంటే మూడు నెలలు సెలవు ఇచ్చేశారు. ఆయన ఫిబ్రవరి నెలాఖరున ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. చందనోత్సవం ముందు సెలవు పెడితే ఎలా?...అని ఎవరూ ప్రశ్నించలేదు. ఉత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ స్థానంలో సీనియర్ అధికారిని ఎవరినైనా నియమించారా?...అంటే అదీ లేదు. రెవెన్యూ శాఖలో పనిచేస్తూ రాజమహేంద్రవరం ఆర్‌జేసీగా పనిచేస్తున్న సుబ్బారావును తీసుకొచ్చి మార్చి ఒకటో తేదీన ఇన్‌చార్జిగా వేశారు. 92 రోజుల తరువాత మళ్లీ వెనక్కి వెళ్లిపోవాలని ఆయనకు ముందే ఆర్డర్ ఇచ్చారు. మూడు నెలల కాలానికి మనకెందుకులే?...అని ఆయన ఎందులోను తలదూర్చకుండా పైపైన వ్యవహారాలు నడిపిస్తున్నారు. ఏటా ఈ ఉత్సవానికి చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌ను నియమించడం ఆనవాయితీ. ఈసారి అత్యంత సీనియర్, ఇదే ప్రాంతానికి చెందిన భ్రమరాంబను నియమించారు. ఉత్తర్వులు ఇచ్చిన మూడో రోజునే ఆమె వ్యక్తిగత కారణాల వల్ల ఆ బాధ్యతలు నిర్వర్తించలేనని తప్పుకున్నారు. దాంతో ద్వారకా తిరుమల ఈఓ ఎన్‌వీఎస్ఎన్‌మూర్తికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ చెప్పుకోవలసిన విషయం ఏమిటంటే... గత కొన్నేళ్లుగా చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌ను నియమిస్తున్నా వారికి ఎటువంటి కీలక బాధ్యతలు అప్పగించడం లేదు. ఉత్సవ విగ్రహంలా ఉంచుతున్నారు. ఈసారీ అదే జరిగింది. ఈ చందనోత్సవంలో సీనియర్ అధికారులు ఎవరైనా ఉన్నారా అంటే... ఇద్దరే కనిపిస్తున్నారు. వారిలో

... మిగతా 6వ పేజీలో



ఘటనా స్థలిలో గురువారం వివరాలు సేకరిస్తున్న కమిటీ సభ్యులు ఎస్.సురేష్ కుమార్, ఆకే రవికృష్ణ, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు. చిత్రంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, తదితరులు ఉన్నారు

ఇంజనీర్ల ఇష్టారాజ్యం

పనులు తక్కువ... సిబ్బంది ఎక్కువ

- సరైన అర్హతలు లేకుండానే పదోన్నతులు
- బదిలీపై ఎక్కడికి వెళ్లినా రెండేళ్లలో మళ్లీ ఇక్కడికే రాక
- రూ.లక్షల్లో కమీషన్లు
- అన్ని పనులకూ రెండు రెట్ల అంచనా వ్యయం పెంపు
- 'ప్రసాద్' పనుల్లో కొన్ని వైసీపీ కార్పొరేటర్‌కు సబ్ లీజు?

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సింహాచలం దేవస్థానంలో ఇంజనీరింగ్ అధికారులు ఆడిందే ఆట... పాడిందే పాట. ఏటా అక్కడ చేపట్టే పనులు ఐదు కోట్ల రూపాయలకు మించవు. అయినా ఆ విభాగంలో పన్నెండు మంది పనిచేస్తున్నారు. నెలనెలా లక్షలాది రూపాయలు జీతాలుగా తీసుకుంటున్నారు. ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇద్దరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మరో నలుగురు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ముగ్గురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఒక క్లర్క్ ఆ విభాగంలో ఉన్నారు. 2018-2023 మధ్య పరిశీలిస్తే ఒక్క ఏడాది కూడా ఐదు కోట్ల రూపాయల విలువైన పనులు చేయలేదు.

'ప్రసాద్' పథకం కింద కేంద్రం ఇచ్చిన రూ.54 కోట్లతో ఏపీటీడీసీ పనులు చేయిస్తోంది. వాటిని దేవస్థానం అధికారులు పర్యవేక్షిస్తున్నారు. రెండు వర్గాలు కుమ్మక్కు అయిపోవడం వల్ల వాటిల్లో నాణ్యత లోపించింది. ఇది లావుంచితే దేవస్థానానికి రవాణా విభాగం కూడా ఉంది. అందులో పనిచేస్తున్న కొందరు ఏవో సర్టిఫికెట్లు పెట్టి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పదోన్నతి పొందారు. ఈ విషయం తెలిసి కొందరు దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఇంజనీరింగ్, రవాణా విభాగాల్లో ఉద్యోగుల సర్టిఫికెట్లు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అప్పటి కమిషనర్ సత్యనారాయణ స్పందించి ఉద్యోగుల వివరాలన్నీ పంపాలని ఆదేశించారు. వాటిని విజయవాడ కమిషనర్ కార్యాలయానికి పంపించారు. ఈలోగా ఆయన ఆ శాఖ నుంచి బదిలీ అయ్యారు. డిప్యూటీ కమిషనర్ రామచంద్రమోహన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. నివేదిక చేతిలో ఉన్నా ఎవరిపైనా ఇప్పటివరకూ చర్యలు తీసుకోలేదు. ముఖ్యంగా ఒకరు క్లీనర్ స్థాయి నుంచి డీఈఈగా పదోన్నతి పొందినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయనపై వేటు పడుతుందని అనుకున్నారు. కానీ అటువంటిదేమీ లేదు. ఇక్కడ కీలక స్థానాల్లో ఉన్న అధికారులను వేరే దేవస్థానాలకు బదిలీ చేసినా రెండేళ్లకే తిరిగి ఇక్కడికి

... మిగతా 6వ పేజీలో

భీమిలి బీచ్‌రోడ్డులో యూనిటీ మాల్

- తిమ్మాపురం వద్ద రూ.172 కోట్లతో నిర్మాణం
- హస్త కళాకారులు, చేనేత వృత్తిదారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యం
- 62 షాపులు నిర్మాణం
- వాటితో పాటు రెస్టారెంట్లు, కన్వెన్షన్ సెంటర్, ఫిట్‌నెస్ సెంటర్, బ్యాంకు శాఖలు, ఫర్నీచర్ స్టోర్లు ఏర్పాటు
- అమరావతి నుంచి నేడు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న ప్రధాని

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం-భీమిలి బీచ్‌రోడ్డులో తిమ్మాపురం వద్ద రామానాయుడు స్టూడియో ఉన్న కొండ దిగువన రూ.172 కోట్లతో యూనిటీ మాల్ (వాణిజ్య సముదాయం) నిర్మించనున్నారు. ఈ మాల్ నిర్మాణానికి శుక్రవారం అమరావతి నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. హస్తకళలు, చేనేత వృత్తులను ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం మాల్స్ ఏర్పాటుచేస్తోంది. అందులో రాష్ట్రానికి కేటాయించిన మాల్ తిమ్మాపురం వద్ద నిర్మితం కానున్నది.



తిమ్మాపురంలో యూనిటీ మాల్‌కు కేటాయించిన స్థలాన్ని చదును చేస్తున్న దృశ్యం

యూనిటీ మాల్‌కు విశాఖ రూరల్ మండలం మధురవాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 462/2లో ఐదు ఎకరాలు కేటాయించారు. బీచ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ స్థలంలో 3.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ+4 భవనం నిర్మించే బాధ్యత ఏపీఐఐసీకి అప్పగించారు. భవన నిర్మాణానికి రూ.110 కోట్లు కేటాయించారు. మాల్ నిర్మాణం పూర్తయిన తరువాత షాపుల ఇంటీరియర్ డెకరేషన్, ఇతర నిర్వహణ, వసతులకు రూ.62 కోట్లు ఖర్చు చేస్తారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.86 కోట్లు విడుదల చేసింది. మాల్ నిర్మాణం పూర్తయిన తరువాత నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత చేనేత జౌళి శాఖకు అప్పగించనున్నారు. నిర్మాణానికి టెండర్లు పిలవగా ఉమ్మడి ఏపీలో కీలక ప్రాజెక్టులు చేపట్టిన కేపీసీకి బిడ్ దక్కింది. వచ్చే ఏడాది మార్చికల్లా పనులు పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రధాన మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో నాలుగు రోజుల నుంచే స్థలం చదును చేసే పనులకు శ్రీకారం చుట్టారు. పొదలు తొలగింపు, బీచ్ రోడ్డు నుంచి అప్రోచ్ రహదారి నిర్మాణం పనులు చేస్తున్నారు. ఏపీఐఐసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బడగల హరిధరరావు గురువారం పనులను పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు.



యూనిటీ మాల్ నమూనా

62 షాపులు, ఆడిటోరియం

మాల్‌లో మొదటి రెండు అంతస్థులలో 62 షాపులు నిర్మించనున్నారు. ఏపీకి చెందిన వారికి 26, మిగిలిన రాష్ట్రాలకు చెందిన వారికి 36 షాపులు కేటాయిస్తారు. మూడో అంతస్థు నుంచి సముద్రం చూసేలా వ్యూపాయింట్ ఏర్పాటుచేస్తారు. ఇంకా మరికొన్ని సదుపాయాలు వస్తాయి. నాలుగో అంతస్థులో కన్వెన్షన్ హాలు, రెండు మినీ

... మిగతా 6వ పేజీలో

ఘనంగా మే డే



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను గురువారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నగరంలో భారీ ర్యాలీలు నిర్వహించారు. కార్మిక హక్కుల పరిరక్షణకు కలిసికట్టుగా ఉద్యమించాలని నేతలు పిలుపునిచ్చారు.

అక్రమంగా డీజిల్ నిల్వ

- గాజువాక ఆటోనగర్‌లో గల గోడౌన్‌పై విజిలెన్స్ దాడి
- 20 వేల లీటర్లు స్వాధీనం
- దొంగచాటుగా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువస్తున్నట్టు గుర్తింపు



ఆటోనగర్‌లోని అక్రమ డీజిల్ గోడౌన్‌లో విజిలెన్స్ అధికారులు సీజ్‌చేసిన లారీ

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): డీజిల్‌ను దొంగచాటుగా తీసుకొచ్చి నిల్వఉంచిన గోడౌన్‌పై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం దాడి చేశారు. ఎలాంటి పన్ను చెల్లించకుండా నిల్వఉన్న 20వేల లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. గాజువాక ప్రాంతానికి చెందిన పి.సర్వేశ్వరరెడ్డి ఆటోనగర్ సెక్టార్-4లో అక్రమంగా డీజిల్ గోడౌన్‌ను ఏర్పాటుచేసుకున్నారు. అనుమతులు లేకుండా డీజిల్‌ను నిల్వ చేసి, విక్రయిస్తున్నారంటూ కొంతమంది

... మిగతా 6వ పేజీలో

దుకాణాలకో దండం!

- వీఎంఆర్‌డీఏ షాపులకు పడిపోయిన డిమాండ్
- భారీగా అద్దెలు పెంచడమే కారణం
- వేలం నిర్వహించి అద్దె ఖరారుచేస్తున్న వైనం
- చెల్లించలేక చేతులెత్తేస్తున్న వ్యాపారులు
- సిబ్బందితో కుమ్మక్కై రూ.లక్షల్లో ఎగనామం



సీతమ్మధారలో వీఎంఆర్‌డీఏ దుకాణ సముదాయం

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) వాణిజ్య సముదాయాల్లో దుకాణాలకు డిమాండ్ తగ్గిపోతోంది. అద్దెలు ఎక్కువగా ఉండడమే అందుకు కారణమనే వాదన వినిపిస్తోంది. పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉన్న దుకాణాలను అద్దెకు ఇవ్వడానికి మే 13న వేలం నిర్వహిస్తామని వీఎంఆర్‌డీఏ ప్రకటన జారీచేసింది. వీఎంఆర్‌డీఏ దుకాణాలకు గతంలో డిమాండ్ ఉండేది. ప్రస్తుతం అద్దె మొత్తం తెలుసుకుని వ్యాపారులు బెంబేలెత్తిపోతున్నారు. నగరంలో నిర్ణీత ధర ప్రకారం చదరపు అడుగుకు రూ.30/40 చొప్పున తీసుకొని దుకాణాలను కేటాయించాల్సి ఉండగా, వేలం వేస్తున్నారు. ఆ సెంటర్‌లోనే వ్యాపారం చేయాలనుకునేవారు ఎక్కువ రేటుకు పాడుకొని దుకాణం దక్కించుకుంటున్నారు. సంపాదించినదంతా దుకాణం అద్దెకే సరిపోవడంతో తట్టాబుట్టా సర్దేస్తున్నారు. దుకాణం ఖాళీ అయిపోతోంది. కాగా అప్పటివరకు వచ్చిన అద్దెను అప్‌సెట్ ధరగా నిర్ణయించి వీఎంఆర్‌డీఏ మళ్లీ వేలం పెడుతోంది. పాత ధరే ఎక్కువ అంటే దానిని మళ్లీ వేలం ద్వారా పెంచేస్తున్నారు. ఎక్కువకు పాడుకున్న వారిలో కొందరు అసలు అద్దె కట్టకుండా బకాయి పెట్టి బిచాణా ఎత్తేస్తున్నారు. అద్దెలు వసూలు చేసే రెవెన్యూ విభాగంలో ఓ ఉద్యోగిని మచ్చిక చేసుకొని కొంతమొత్తం సర్దుబాటు చేసి అద్దె చెల్లించడం మానేస్తున్నారు. ఇలా నెలల తరబడి బకాయిలు పేరుకుపోతున్నాయి. వీటిని పర్యవేక్షించే నాథుడే కనిపించడం లేదు.

సీతమ్మధార రైతుబజారు సమీపంలోని వాణిజ్య సముదాయంలో ఫ్యాన్సీ వ్యాపారం చేసే వ్యక్తి రూ.కోటికి పైగా అద్దె బకాయి ఉన్నా అధికారులు చూసుకోలేదు. ఫిర్యాదులు అందడంతో యజమానిని బయటకు నెట్టి దుకాణం సీజ్ చేశారు. ఇది జరిగి రెండేళ్లయింది. ఇప్పటికీ ఆ దుకాణం ఖాళీగానే ఉంది. వేలం విధానంతో అద్దెలు భారంగా మారుతున్నా,

... మిగతా 6వ పేజీలో

ప్రధాని సభకు విశాఖ నుంచి బస్సులు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో శుక్రవారం జరగనున్న ప్రధాని నరేంద్రమోదీ సభకు విశాఖ జిల్లా నుంచి పలువురు కూటమి కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 50 మందికి తగ్గకుండా 100 మంది వరకూ వచ్చేలా చూడాలని ఆదేశాలు అందాయి. ఈ మేరకు జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒకటి, రెండు బస్సులు పంపేలా ఏర్పాట్లుచేశారు. గురువారం రాత్రి ఎనిమిది గంటల తరువాత నగరం నుంచి బస్సులు బయలుదేరాయి. వారికి రాత్రికి భోజనం ఇక్కడే ఏర్పాటుచేశారు. శుక్రవారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం విజయవాడలో అందజేయనున్నారు. ప్రతి బస్సుకు రానుపోను కలిపి సుమారు రూ.70 వేలను ఆర్టీసీ యాజమాన్యానికి జిల్లా యంత్రాంగం చెల్లించింది. బస్సుల ద్వారా జనాలను తీసుకువెళ్లే బాధ్యతను జీవీఎంసీ యూసీడీ విభాగానికి అప్పగించారు.

130 బస్సులు కేటాయింపు: ఆర్ఎం

అమరావతిలో శుక్రవారం జరిగే ప్రధాని నరేంద్ర మోదీ సభకు జనాలను తరలించేందుకు రీజియన్ పరిధిలోని ఏడు డిపోల నుంచి 130 బస్సులను కేటాయించినట్టు ఆర్టీసీ ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. మధురవాడ డిపో నుంచి 22, విశాఖ డిపో నుంచి 28, వాల్తేరు నుంచి 16, సింహాచలం డిపో నుంచి 14, గాజువాక నుంచి 20, స్టీల్‌సిటీ నుంచి 20, మద్దిలపాలెం డిపో నుంచి పది బస్సులను పంపించామన్నారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు వెళ్లిన ఈ బస్సులు తిరిగి శుక్రవారం రాత్రికి నగరానికి చేరుకుంటాయన్నారు. విశాఖ జిల్లాతో పాటు ఉత్తరాంధ్రలోని పలు నియోజకవర్గాల నుంచి ప్రజలను అమరావతి తరలించేందుకు ఈ బస్సులు కేటాయించినట్టు సమాచారం.

గుమ్మడి పండు ఆకృతిలో అప్పన్న దర్శనం

సింహాచలం, మే 1(ఆంధ్రజ్యోతి) : తొలి విడత చందన సమర్పణ తరువాత సింహాచలం వరాహలక్ష్మీనృసింహస్వామి గురువారం భక్తులకు గుమ్మడి పండు ఆకారంలో దర్శనమిచ్చారు. వైశాఖ మాస శుక్లపక్ష తృతీయ ఏప్రిల్ 30నాటి నిజరూప దర్శనం చందనోత్సవాన్ని పురస్కరించుకుని ఏడాదంతా స్వామివారికి పైపూతగా ఉన్న 12 మణుగుల సిరి చందనాన్ని బుధవారం రాత్రి వైదికులు వెండి బొరిగెలతో తొలగించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సహస్ర ఘటాభిషేకం, శీతలోపచారాలు సమర్పించిన తరువాత ముందుగా సిద్ధం చేసిన మూడు మణుగుల (125 కిలోలు) సిరి చందనాన్ని స్వామికి సమర్పించారు. దీంతో గురువారం నుంచి స్వామివారు నిత్యరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఒలుపు చందనం 97 కిలోలు

అప్పన్న స్వామి ఒలుపు చందనం 97 కిలోలు వచ్చినట్టు దేవాలయ ఏఈఓ ఎన్. ఆనందకుమార్ వెల్లడించారు. ఏడాది పొడవునా స్వామివారికి పైపూతగా ఉండి నిత్య, పక్ష, మాస, వార్షిక పూజలతో పాటు ప్రత్యేక పూజలు అందుకోవడంతో ఒలుపు చందనాన్ని భక్తులు మహాప్రసాదంగా భావిస్తారు. ఈ చందనాన్ని ప్యాకెట్లుగా తయారు చేసి త్వరలోనే సింహగిరిపై ప్రత్యేక కౌంటర్ల ద్వారా భక్తులకు విక్రయించనున్నట్టు ఏఈఓ ప్రకటించారు. చందనం ప్యాకెట్ ధర, బరువు వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : క్రికెట్ స్టేడియం, రెవెన్యూ లేఅవుట్, బక్కన్నపాలెం పరిధిలోని 33/11కేవీ ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్ 3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.అశోక్‌నగర్, ఆర్‌హెచ్ కాలనీ, చేపల బజార్, లుంబిని పార్క్, రెవెన్యూ లేఅవుట్, వుడా కాలనీ, రామరాజు లేఅవుట్, బింద్రానగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, శివాలయం వీధి ప్రాంతాలకు సరఫరా ఉండదని చెప్పారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

కొమ్మాది, మే 1 (ఆంధ్రజ్యోతి) : ట్రాన్స్‌జెండర్లు జీవనోపాధి కోసం కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్టు టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ తెలిపారు. గురువారం ఆయన 5వ వార్డు పరిధిలోని మారికవలస వద్ద నీతోడు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, జడ్పీ కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.

95 శాతం పింఛన్లు పంపిణీ

పద్మనాభం, మే 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలో 95 శాతం మందికి గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. అయినాడలో ఏపీ తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కె.లీలావతి, పొట్నూరులో టీడీపీ నాయకులు నందీశ్వరరావు, సూర్యనారాయణ పింఛన్లు ఇచ్చారు.

చలివేంద్రం ఏర్పాటు

భీమునిపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) :చిన్న బజారు డచ్ రోడ్‌లో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ హరీష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కలిగొట్ల ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామచంద్రమూర్తి చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.

4న నీట్

... 5వ పేజీ తరువాయి

విభాగం, ఇంజనీరింగ్ మెయిన్ బిల్డింగ్, న్యూక్లాస్‌రూమ్ కాంప్లెక్స్, ఇంజనీరింగ్ కళాశాలలో అల్గారిథమ్ భవనం, సివిల్ ఇంజనీరింగ్ విభాగాల్లో కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఇంకా తాటిచెట్లపాలెంలో 'ఆంధ్రజ్యోతి' కార్యాలయం వెనుక ఉన్న కేంద్రీయ విద్యాలయం (వాల్తేర్), మల్కాపురం గాంధీగ్రామ్, మర్రిపాలెం, ఎన్ఏడీ, ఉక్కునగరాల్లోని కేంద్రీయ విద్యాలయాల్లో కేంద్రాలు ఏర్పాటు చేశారు.

సవరణ

దీ.30-4-2025 ఆంధ్రజ్యోతి దిన పత్రిక నందు ది కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లి.నెం.సి.750 విశాఖపట్నం బ్రాంచ్‌కి సంబంధించిన SARFAESI యాడ్ నందు రిజర్వ్ ధర రూ.లు నందు రూ.3,67,00,000/- గాను, రూ.3,67,00,00 ప్రచరించబడినది. రూ.3.67,00,000/-గా చదువుకోగలరు.

ఆధీకృత, అధికారి
ది.కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్.బ్యాంక్

సంగివలస చెరువులో చేపలు మృతి



సంగివలస చెరువులో చనిపోయిన చేపలు



చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

తగరపువలస, మే 1 (ఆంధ్రజ్యోతి) : సంగివలస మూడు గుళ్ల అమ్మవారి దేవాలయాన్ని ఆనుకుని ఉన్న చెరువులో గురువారం వేలాది చేపలు మృత్యువాత పడ్డాయి. గతంలో దివీస్ యాజమాన్యం చెరువు చుట్టూ గట్టు నిర్మించి అభివృద్ధి చేసింది. కొంతకాలంగా స్థానికులు చేపలను సాగు చేస్తున్నారు. చేపలు చనిపోయి పైకి తేలడం చర్చనీయాంశంగా మారింది. చెరువులో విషపదార్థాన్ని కలిపారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎమ్మెల్యే గంటా చెరువును పరిశీలించారు. చేపల మృతిపై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



కొమ్మాదిలో కార్మిక సంఘాల నాయకుల బైక్ ర్యాలీ



సాగర్‌నగర్ : ఎర్ర జెండా ఆవిష్కరణలో పాల్గొన్న 8వ వార్డు కార్పొరేటర్ అప్పారావు

వాడవాడలా మే డే వేడుకలు

మధురవాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోనూ మే డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మధురవాడ సీపీఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ సీనియర్ కార్యకర్త పెంటపల్లి కాంతమ్మ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ముఠా కార్మికులు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మల్లయ్యపాలెం, నగరంపాలెం, శివశక్తినగర్‌లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మధురవాడ జోన్ సీపీఐ కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. మధురవాడ కూడలిలో ఎంసీపీఐ నాయకుడు నాగోతి సింగన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మధురవాడ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశరావు కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు.

చిట్టివలసలో...

తగరపువలస : తగరపువలస, చిట్టివలసలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. తగరపువలస కూడలిలో ఏఐటీయూసీ కార్యాలయం వద్ద సీపీఐ కార్యకర్తలు జెండాను ఎగరవేశారు. చిట్టివలసలో బైరెడ్ల రాంబాబు, రాములమ్మ సెంటర్‌లో చిల్ల రాంపైడి, ఎరుసుపేటలో ఎరుసు అప్పలనర్సయ్య, గుడివాడలో కానూరి రాంబాబు, కొత్తపేటలో మావూరి వీర్రాజు, కార్మిక వాడలో నూలు ఆదినారాయణ, కూడలిలో చిల్ల అప్పలసూరి సీపీఐ జెండాలను ఆవిష్కరించారు. సీపీఎం ఆధ్వర్యంలో కూడా పలు ప్రాంతాల్లో కార్మిక జెండాలను ఎగురవేశారు.భీమిలి రోడ్డులో ఆటో స్టాండు, ఎస్ఆర్ఐ బస్టాండ్ ప్రాంతాల్లో కూడా జెండాలు ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకుడు మూర్తి అప్పలనాయుడు, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాదిలో బైక్ ర్యాలీ

కొమ్మాది : కార్మికులంతా ఐకమత్యంతో పోరాడినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడాల రమణ అన్నారు. కొమ్మాది దరి సాయిరాంకాలనీలో ఏఐటీయూసీ అనుబంధ సంస్థ దుర్గాభవాని భవన నిర్మాణ శ్రామిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. అనంతరం కాలనీ నుంచి మధురవాడ బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా భవానీ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్ మూర్తి, కార్యదర్శి కురుమోజు గోవిందరావు, గౌరవాధ్యక్షుడు యోగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్‌లో...

సాగర్‌నగర్ : స్థానిక జీవీఎంసీ కార్యాలయం ఎదుట మే డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ నాయకులు బి. దొరబాబు, సారిపల్లి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు శాఖరి శ్రీనివాస్, శ్రీరామవర్మ, తదితరులు పాల్గొన్నారు.

'వెంకటరావు కుటుంబానికి అండగా ఉంటాం'

సింహాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి): చందనోత్సవం రోజున సింహగిరిపై జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి యడ్ల వెంకటరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పరామర్శించారు. యడ్ల కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కాగా మృతుడి సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేను వారు అభ్యర్థించారు.అధికారులతో చర్చిస్తానని గంటా వారికి హామీ ఇచ్చారు. గంటాతో పాటు కార్పొరేటర్ నరసింహం, పంచదార్ల శ్రీనివాసరావు, శంకరరావు, రామారావు ఉన్నారు.

అనంతవరంలో అక్రమంగా ఇసుక నిల్వలు

పద్మనాభం రూరల్, మే 1 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని అనంతవరంలో భారీ ఎత్తున ఇసుక అక్రమ నిల్వలు ఉన్నాయి. ఇక్కడి గోస్తనీ నది నుంచి ఎండ్ల బళ్ల, ట్రాక్టర్లతో ఇసుక తీసుకువచ్చి ఒకచోట నిల్వ చేస్తున్నారు. దాన్ని రాత్రి వేళ లారీల్లో విజయనగరం, విశాఖపట్నం, తదితర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు.స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా.. ఎవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఉన్నతాధికారులు ఈ విషయమై స్పందించాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా పివిజి రాజు జయంతి

భీమునిపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : భీమిలి మాజీ ఎమ్మెల్యే, విజయనగరం సంస్థానాధీశులు పివిజి రాజు జయంతి ఆదర్శ హిందీ ప్రేమి మండలి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాతబస్టాండ్ ఆవరణలో ఉన్న పివిజి రాజు విగ్రహానికి ఆ సంస్థ గౌరవాధ్యక్షుడు గంటా నూకరాజు, అధ్యక్షుడు కృష్ణారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

సింహాచలం డిపో మేనేజర్‌గా శరత్‌బాబు



శుభాకాంక్షలు చెబుతున్న సిబ్బంది

సింహాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఎస్. శరత్‌బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు మేనేజర్‌గా పనిచేసిన కె. రాజశేఖర్ జోన్-1 డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీరుగా పదోన్నతిపై వెళ్లారు. ఆయన స్థానం లో విజయవాడ నుంచి ఎస్. శరత్‌బాబు వచ్చారు. నూతన మేనేజర్‌కు డిపో సిబ్బంది, కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ కార్యకర్తల సమావేశం

భీమునిపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ రెండో వార్డు టీడీపీ కమిటీ ఏర్పాటుపై ఆశావహులతో జాబితా తయారు చేశామని ఆ వార్డు పార్టీ సీనియర్ నాయకుడు గాడు అప్పలనాయుడు తెలిపారు. గురువారం బీచ్‌రోడ్‌లో వున్న పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తమ అర్హతలను తెలుపుతూ వారికి ఏయే పదవులు కావాలని కోరుకుంటున్నారో తెలియజేశారు. సమావేశంలో రెండో వార్డు పార్టీ అధ్యక్షుడు బడిగంటి నీలకంఠం, తదితరులు పాల్గొన్నారు.

'మంచి అలవాట్లు నేర్చుకోవాలి'

సింహాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి) :విద్యార్థులు మంచి అలవాట్లు నేర్చుకోవడం వల్ల సమాజానికి చాలా ఉపయుక్తంగా ఉంటారని రిటైర్డ్ హెచ్ఎం బంగారు చిట్టి అన్నారు. అడివివరం శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిబిరంలో గురువారం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నరసింహం, కార్మిక నేత సీహెచ్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భూలోకమ్మ ఆలయ వార్షికోత్సవం



సాగర్‌నగర్, మే 1 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవానిపాలెంలో ముత్యాలమ్మ, భూలోకమ్మ, పోలమాంబ అమ్మవార్ల ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. అమ్మవార్లకు భక్తులు పూజలు, అభి షేకాలు జరిపారు. అనంతరం ఆలయ ఆవరణలో కమిటీ సభ్యులు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

డైట్ ప్రిన్సిపాల్‌గా సుధాకర్



భీమునిపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) ప్రిన్సిపాల్‌గా ఎల్. సుధాకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన జ్యోతికుమారి పదవీ విరమణ చేయడంతో అదే సంస్థలో సీనియర్ ఉపన్యాసకుడిగా పనిచేస్తున్న సుధాకర్‌కు ప్రిన్సిపాల్‌గా పూర్తి బాధ్యతలు అప్పగించారు.

బాక్సింగ్ పోటీల్లో గీతం ఉద్యోగి ప్రతిభ

సాగర్‌నగర్/ఎండాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) :హైదరాబాద్‌లో గత నెల 28న బాక్సింగ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన 7వ జాతీయ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో గీతం ఉద్యోగి దువ్వి గోపాల్ బంగారు పతకం సాధించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో ఉద్యోగం చేస్తున్న ఆయన పోటీల్లో 80 నుంచి 86 కిలోల విభాగంలో ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచాడు. 20 ఏళ్లుగా ఆయన విశాఖ తరపున జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించాడు. గోపాల్‌ను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. వేదవతి, రసాయనశాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్‌వీఎస్ వేణుగోపాల్ అభినందించారు.

'రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపనకు కంచి పీఠాధిపతిని ఆహ్వానించాలి'

సాగర్‌నగర్, మే 1 (ఆంధ్రజ్యోతి) : అమరావతి రాజధానిగా పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి కంచి పీఠాధిపతిని ఆహ్వానిస్తే అన్ని విధాలా శ్రేయస్కరమని వేద విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ వై. రామన్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమరావతి శంకరాచార్యుని ప్రాధాన్యత ఉన్న ప్రదేశం కావడంతో కంచి పీఠాధిపతిని ఆహ్వానిస్తే పునర్నిర్మాణ పనులు ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతాయని చెప్పారు.

ప్రకృతి విపత్తుపై రాజకీయమా ?

భీమునిపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : సింహగిరిపై గోడ ప్రకృతి విపత్తు వల్ల కూలిపోయిందని, దాన్ని వైసీపీ రాజకీయం చేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విమర్శించారు. గురువారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందితే బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిపోయి రాజకీయ లబ్ధి కోసం అధికార పార్టీపై విమర్శలు చేయడం విడ్డూరంగా వుందన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఎన్నో దుర్ఘటనలు జరిగాయని, అపుడు తాడేపల్లి ప్యాలెస్‌ను వీడి బయటకు రాని జగన్, ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం బయటకు వచ్చి అలజడి సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే గంటా, మంత్రులు సంఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారని గుర్తు చేశారు.

నగరంలో వర్షం



సుజాతనగర్‌లో వర్షం

నగరంలో గురువారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచీ ఎండ వేడి, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఉపశమనం కలిగించింది. రాత్రి 11.30 గంటల తరువాత భారీ గాలులతో కూడిన వర్షం కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



కోన తాతారావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

డీసీసీబీ చైర్మన్ కోనకు ఎమ్మెల్యే గంటా అభినందనలు

భీమునిపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న తాతారావు సారథ్యంలో బ్యాంకు అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. తాతారావు మాట్లాడుతూ సీనియర్ నేత గంటా సలహాలు, సూచనలతో బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం తాతారావును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సన్మానించారు.

అనంతుని ఆలయ శిఖర ప్రతిష్ఠ ఉత్సవానికి ఆహ్వానం

పద్మనాభం : పద్మనాభంలోని అనంతుని గిరిపై ఈనెల 9న జరిగే ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును దేవస్థానం ఈఓ నానాజీబాబుతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న అనంతుని ఆలయ శిఖరం పిడుగుపాటుకు గురవ్వడంతో శిఖరాన్ని పునర్నిర్మించిన విషయం విదితమే. పనులు పూర్తి కావడంతో ఈనెల 5 నుంచి 9 వరకు మహాసంప్రోక్షణ, ఆలయ శిఖర ప్రతిష్ఠ అత్యంత వైభవంగా నిర్వహిం చనున్నారు. ఈమేరకు 9న జరిగే ఉత్సవంలో పాల్గొనాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె. రమణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె. దామోదరరావు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కె. నగేశ్‌కుమార్, నాయకులు సన్యాసిరావు, ఎర్నాయుడు, సుమంత్‌నాయుడు, సన్నిబాబు, ప్రకాష్, అనిల్, శ్రీను పాల్గొన్నారు.

జోన్ -1 జడ్సీగా అయ్యప్పనాయుడు



భీమునిపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ జోన్ 1 కమిషనర్‌గా ఒమ్మి అయ్యప్పనాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మునిసిపల్ కమిషనర్‌గా పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకూ ఇక్కడ పనిచేసిన పి. ప్రేమప్రసన్నవాణిను కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సీడీఎంఏలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా నూతన జడ్సీ విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు కనీస సౌకర్యాలైన తాగునీటి సరఫరా, పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.

ఆద్యంతం గందరగోళం

... 5వ పేజీ తరువాయి

ఒకరు ఇక్కడే అనేక సంవత్సరాలు ఈఓగా పనిచేసి ప్రస్తుతం దేవదాయ శాఖ ఇన్‌చార్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్న రామచంద్రమోహన్, మరొకరు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు. వారికి ఉత్సవాల నిర్వహణలో అపార అనుభవం ఉంది. కమిషనర్ కూడా గత వారం రోజులుగా ఇక్కడే ఉండి అన్నీ చూసుకుంటున్నారు. ఇంత పెద్ద ఉత్సవాలు ఒకరిద్దరి చేతులు మీదుగా కాకుండా ఎక్కువ మంది బాధ్యతలు పంచుకొని ఉంటే బాగుండేదని, ఈఓ త్రినాథ్‌కు సెలవు ఇవ్వకుండా ఉండాల్సిందని సీనియర్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించినా క్షేత్రస్థాయిలో ఉండి చూసుకోవలసింది దేవదాయ శాఖ అధికారులే కావడం వల్ల ఇప్పుడు నింద వారిపైనే పడింది. ప్రభుత్వం నలుగురు మంత్రులతో కమిటీని నియమించింది. వారంతా ఒకసారి సమావేశం నిర్వహించారు. ఆ తరువాత అన్నీ హోం మంత్రి వంగలపూడి అనితే చూసుకున్నారు. ప్రమాద ఘటన జరిగిన తరువాత రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇప్పటివరకూ కనిపించలేదు. అనగాని సత్యప్రసాద్ స్వామి దర్శనం చేసుకొని వెళ్లిపోయారు. ఎవరూ తమకు పట్టని వ్యవహారంలానే భావించారు. సహాయక చర్యల నుంచి మృతదేహాలకు పోస్టుమార్టం వరకూ హోం మంత్రి అనిత దగ్గరుండి చూసుకున్నారు. భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అడపాదడపా వెళ్లి ఏర్పాట్లను అడిగి తెలుసుకుంటూనే ఉన్నారు. ఇక ఎంపీ ఎం.శ్రీభరత్‌కు ఈ ఉత్సవ ఏర్పాట్లలో భాగస్వామ్యమే కల్పించలేదు. ఆయన్ను ఏ సమావేశానికీ ఆహ్వానించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇంజనీర్ల ఇష్టారాజ్యం

... 5వ పేజీ తరువాయి

వచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఉన్నతాధికారులు అంతా ఆ కోవకు చెందినవారే. దేవస్థానం టెండర్ల ద్వారా పిలిచే పనులకు అసలు ఖర్చు కంటే రెండు రెట్లు అధికంగా అంచనా వ్యయం రూపొందిస్తారు.వాటిని లెస్‌కు ఇచ్చామంటూ బయటకు చెబుతారు. ఆ పనులు చేయడం వల్ల కాంట్రాక్టర్లకు అన్నీ పోను 30 శాతం మిగులుతుంది. అందుకే ఇక్కడి పనులు చేయడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తారు.

అసలు కంటే కొసరు ఎక్కువ

దేవస్థానంలో నిర్మాణాల ద్వారా వచ్చే కమీషన్ల కంటే ఉత్సవాల సమయంలో చేపట్టే పనుల ద్వారా ఇంజనీరింగ్ అధికారులకు బాగా గిట్టుబాటు అవుతుంది. పెండాళ్లు, క్యూలైన్లు, లైటింగ్, ప్రసాదాల తయారీ వంటి పనుల్లో ఎక్కువ మిగులుతుంది. అందుకే ఇక్కడే పనిచేయడానికి వారు ఇష్టపడతారు. తాజాగా నిర్వహించిన చందనోత్సవంలో వీవీఐపీలకు ఏసీ బస్సులు, ఇన్నోవా కార్లు నడుపుతామని టెండర్లు పిలిచి 24 గంటల ముందు నచ్చిన వారికి కాంట్రాక్టు ఇచ్చుకున్నారు. రెగ్యులర్‌గా వాహనాలు సమకూర్చే వారిని కాదని వేరే వారికి అప్పగించారు. ఈ కాంట్రాక్ట్‌లోనే వారికి రూ.లక్షలు మిగిలిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఉత్సవం ద్వారా ఇంజనీరింగ్ విభాగానికే కమీషన్ల రూపంలో రూ.లక్షలు ముట్టాయని ప్రచారం జరుగుతోంది.

ఆ పనుల్లో వైసీపీ కాంట్రాక్టర్

ప్రసాద్ పథకం కింద చేపట్టిన పనులను అనంతరావు అండ్ కో సంస్థ దక్కించుకుంది. కాంట్రాక్టర్ పేరు లక్ష్మణరావు. ఈ పనుల్లో కొన్నింటిని సబ్ లీజుకు ఇచ్చారు. వాటిని వైసీపీ కార్పొరేటర్ ఒకరు చేస్తున్నారు. తాజాగా జరిగిన ఘటనలో వైసీపీ వారి హస్తం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది.

ల్యాబ్ రిపోర్ట్ లేకుండానే తదుపరి పనులు

కాంట్రాక్టర్లు చేసిన పనులను ఇంజనీరింగ్ అధికారులు శాంపిల్ తీసి లేబరేటరీ టెస్ట్‌కు పంపించాలి. అక్కడి నుంచి వచ్చే నివేదిక ఆధారంగా తదుపరి పనులు కొనసాగించాలి. కానీ జోడుభద్రాలు వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, మెట్లకు సంబంధించిన నమూనాలు పరీక్షకు పంపలేదు. ఆ తరువాత అక్కడే మరి కొన్ని పనులు అదే కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఈ వ్యవహారంలో ఎవరిపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

దుకాణాలకో దండం!

... 5వ పేజీ తరువాయి

అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి స్వస్తి పలికి నిర్ణీత ధర నిర్ణయించి, దరఖాస్తులు ఆహ్వానించి, లాటరీ ద్వారా దుకాణాలు కేటాయిస్తే మేలని వ్యాపారులు సూచిస్తున్నారు. దీనివల్ల అనారోగ్యకరమైన పోటీ తప్పుతుందంటున్నారు. వీఎంఆర్‌డీఏ వ్యాపార సంస్థలా మారడం, ఉద్యోగులు సొంత ప్రయోజనాలు చూసుకోవడంతో కనీస ఆదాయం రాకపోవడమే కాకుండా, రూ.లక్షల్లో అద్దె ఎగ్గొట్టే వారి సంఖ్య పెరుగుతోంది. నగరంలో వీఎంఆర్‌డీఏకు చెందిన అనేక వాణిజ్య సముదాయాల్లో పదుల సంఖ్యలో దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు తగు నిర్ణయం తీసుకుని, వేలం ప్రక్రియను పక్కనబెట్టి నిర్ణీత ధరకు అద్దెకు ఇస్తే దుకాణాలకు డిమాండ్ పెరగడంతో పాటు, సంస్థకు భారీగా ఆదాయం సమకూరుతుంది.

అక్రమంగా డీజిల్ నిల్వ

... 5వ పేజీ తరువాయి

పెట్రోల్ బంకుల నిర్వాహకులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆటోనగర్‌లోని గోడౌన్‌పై విజిలెన్స్ అధికారులు గురువారం దాడి చేయగా 20 వేల లీటర్ల డీజిల్ లభ్యమైంది. దానిని ఎక్కడి నుంచి కొనుగోలు చేశారనే దానిపై సరైన ఆధారాలు చూపలేదు. అలాగే గోడౌన్‌కు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, జీఎస్టీ సర్టిఫికెట్ కూడా లేదని గుర్తించారు. డీజిల్‌ను దొంగచాటుగా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి తక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. దీంతో జీఎస్టీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు వచ్చి రూ. పది లక్షలు జరిమానా విధించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు 6ఏ కేసు నమోదు చేశారు.

భీమిలి బీచ్ రోడ్డులో యూనిటీ మాల్

... 5వ పేజీ తరువాయి

థియేటర్లు, రిటైల్ స్టోర్లు, రెస్టారెంట్లు, రిక్రియేషన్ జోన్, ఫిట్‌నెస్ సెంటర్, బ్యాంకు శాఖలు, ఫర్నీచర్ స్టోర్లు ఉంటాయి. వన్ డిస్ట్రిక్టు వన్ ప్రొడక్టు, దేశంలో తయారుచేసే చేతివృత్తులు ఈ మాల్‌లో విక్రయిస్తారు. ఉదాహరణకు ఏటికొప్పాక బొమ్మలు, ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాలు, ఈశాన్య భారతంలో చేతివృత్తి ఉత్పత్తులు వంటివి ఇక్కడ అమ్మనున్నారు. దేశీయంగా భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తులకు ప్రోత్సాహం, పర్యాటం అభివృద్ధి పీఎం ఏక్తామాల్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని చేనేత, జౌళి శాఖ అధికారులు పేర్కొన్నారు.

ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

» కార్మిక సంఘాల నేతల పిలుపు » పలు చోట్ల ఘనంగా మేడే » పతాకాలు ఆవిష్కరణ



మద్దిలపాలెం : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు



ఆరిలోవ : జూ పార్కు వద్ద నిర్వహించిన వేడుకల్లో నినాదాలు చేస్తున్న ఆర్కేఎస్వీ కుమార్ తదితరులు



వెంకోజీపాలెం : మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ

వెంకోజీపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులందరూ ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కార్మికులను కోరారు. మేడే సందర్భంగా గురువారం ఇసుకతోట జంక్షన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పతాకాన్ని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ ఎగరవేశారు. అనంతర ఆయన మాట్లాడుతూ 1885లో చికాగో నగరంలో కార్మికులు తమ హక్కుల సాధన కోసం తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి పోరాడి ఆనాడు ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నారన్నారు. ఆ పోరాట సమయంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన కార్మికుల రక్తం నుంచి పుట్టిందే ఎర్రజెండా అని పేర్కొన్నారు. 140 సంవత్సరాల చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు కార్మికుల హక్కులను హరిస్తూ చట్టాలను తమ చుట్టాలుగా మార్చుకుని ఇంకా అదనంగా కార్మికుల శ్రమను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు గుడివాడ రామసూరిబాబు, నాగభూషణం, కలిశెట్టి భాస్కర్‌నాయుడు, గంధ్రెడ్డి సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ : మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణ కోసం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా గురువారం ఇందిరా గాంధీ జూ లాజికల్ పార్కులో జూ కార్మికులతో కిసి మేడే నిర్వహించారు. సీఐటీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి జూలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాలేదన్నారు. వీరందరికీ రూ. 26 వేలు కనీసం వేతనం చెల్లించాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే జూ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులకు ఉండే హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ మే 20న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆ సమయంలో మొత్తం కార్మిక వర్గం పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జూపార్కు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పైడిరాజు, నరేష్‌రాజు, నర్సింగరావు, దిలీప్, అప్పలరెడ్డి తదితర జూ కార్మికులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

మే డే సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ తూర్పు నియోజక వర్గ కార్యదర్శి ఎస్ కే రెహమాన్ పాల్గొని సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు అనువైన నిర్ణయాలకే ఆసక్తి చూపుతున్నాయని ఆరోపించారు. ఈ తరుణంలో కార్మికులంతా ఏకమై ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికుల హక్కుల కోసం ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో అన్ని సంఘాల కార్మికులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు ఎ.దేముడమ్మ, ఆరిలోవ ఏరియా కార్యదర్శి కె.లక్ష్మణరావు, జిల్లా ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ కాసుబాబు, బి.పుష్పలత, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సందీప్, ప్రజా నాట్యమండలి నాయకులు చిరంజీవి, రవి, నారాయణ, రమణ, అచ్యుత్ రావు, బి.రాజు పాల్గొన్నారు.

మద్దిలపాలెంలో..

మద్దిలపాలెం : కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని మేడే స్ఫూర్తితో ఐక్యంగా తిప్పికొట్టాలని సీపీఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పిలుపునిచ్చారు. మేడే పురస్కరించుకుని గురువారం ఆయన మద్దిలపాలెం కార్యాలయంలో పతకావిష్కరణ చేసి మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుసంస్థలకు ధారాదత్తం చేయడంతో పాటు కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. బడా కంపెనీల యాజమాన్యలకు అనుకూలంగా కార్మిక చట్టాలను రూపొందిస్తోందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి కార్మిక, కర్షక రంగాలు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.కుమారి, చలపతి, జీవీ రమణ, చంటి, రాజు, నాయుడు పాల్గొన్నారు.

వెంకోజీపాలెంలో..

వెంకోజీపాలెం : మే డే సందర్భంగా గురువారం హెచ్‌బీ కాలనీ ఆఖరి బస్టాప్ వద్ద ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోదీ వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కుదిస్తూ 44 కార్మిక చట్టాలు నాలుగు కోట్ల చట్టాలుగా మార్చి కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి సమయంలో కార్మికులంతా ఐక్యంగా ఉంటూ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్.మధురెడ్డి, రావి అశోక్, దువ్వి బాలు, పిన్నింటి కృష్ణ నాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమం

» సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీఐటీయూ ర్యాలీ

సిరిపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణ కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని, ఈనె 20న చేపట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు పిలుపునిచ్చారు. రైల్వే డీఆర్ఎం కార్యాలయం నుంచి ఆశీలమెట్ట వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మేడే ప్రదర్శన చేపట్టారు. ఎర్రజెండాలు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం 8 గంటల పనిదినం కోసం చికాగోలో కార్మికులు చేసిన పోరాటం ఫలించి కార్మికవర్గం చేసిన వీరోచిత పోరాటంలో 8 గంటల పనిదినాన్ని సాధించారన్నారు. కార్మిక హక్కులను, చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు.

లేబర్ కోడ్స్ రద్దు కోసం ఈనెల 20న చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి ఆర్కేఎస్వీకుమార్, జిల్లా కార్యదర్శి మణి, వెంకటరెడ్డి, సుబ్బారావు, కృష్ణారావు, కుమారి, అప్పలరాజు, నాయుడు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

జీవీఎంసీ ఎంప్లాయాస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మేడే నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కోలా వాణి ప్రియదర్శిని జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో యూనియన్ అధ్యక్షుడు పడాల రమణ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల హక్కుల సాధనకు ఈనెల 20న చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.సత్యనారాయణ, ఎస్.రమేష్, ఎల్.వెంకటేష్, కె.శివ, సుగుణాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏ చైర్మన్‌ను కలిసిన కోన తాతారావు



ప్రణవ్ గోపాల్‌ను సత్కరిస్తున్న తాతారావు

సిరిపురం, మే 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా నియమితులైన కోన తాతారావు గురువారం వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతారావును ప్రణవ్‌గోపాల్ అభినందించారు.తాతారావు సారథ్యంలో బ్యాంకు ప్రగతిపథంలో నడుస్తుందని ప్రణవ్ గోపాల్ అన్నారు. రైతులకు బ్యాంకు ద్వారా అండగా ఉండాలని సూచించారు.

ప్రాథమిక విద్యకు 'బాల్యం' కేంద్రాలు పునాది కావాలి

» మేయర్ పీలా శ్రీనివాసరావు



బాల్యం విద్యా కేంద్రాల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

వెంకోజీపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి) :ప్రాథమిక విద్యకు జీవీఎంసీ బాల్యం పాఠశాలలు పునాది కావాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబరులో బాల్యం విద్యా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న బాల్యం అధ్యాపకులు, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రాల్లో నమోదు శాతాన్ని పెంచేలా ఈ వేసవి సెలవుల్లో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. బాల్యం విద్యా కేంద్రాల్లో ఉన్నతమైన పూర్వ ప్రాథమిక విద్య అందిస్తూ తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతిలో పిల్లలను చేర్పించేలా విద్యార్థులను సంసిద్ధం చేయాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 3 నుంచి 5 సంవత్సరాల విద్యార్థులకు ఉత్తమ, ఆకర్షితమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించే విధంగా బాల్యం విద్యా కేంద్రాలు పని చేయాలన్నారు. అలాగే పిల్లలు బాల్యం కేంద్రంలో చేర్పించేందుకు ప్రభుత్వం వారికి కల్పించిన మౌలిక సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. బాల్యం విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించాలని, బాల్యం విద్యా కేంద్రాల పని తీరు ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగుగా ఉండాలని, బాల్యం కేంద్రాలను స్వయంగా సందర్శిస్తానని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యం విద్యా కేంద్రాల్లో నమోదు శాతం పెంచేందుకు, బాల్యం విద్యా కేంద్రాల్లో ఉచితంగా అందించే విద్య, ఇతర సౌకర్యాల వివరాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి, సంబంధిత రికార్డులను సిబ్బందికి మేయర్ అందించారు. కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, బాల్యం విద్యా పథకం ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ మోహన్ కుమార్ ఆవుపాటి, బాల్యం విద్యా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది. పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి సహకరించండి

» ఎంపీ భరత్‌ను కోరిన మేయర్ పీలా శ్రీనివాసరావు



ఎంపీ భరత్‌తో మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): నగరాభివృద్ధిలో జీవీఎంసీ చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని ఎంపీ శ్రీభరత్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం ఎంపీను ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆదర్శ పాలనతో ప్రజలకు మౌలిక వసతుల కల్పన, నగరాభివృద్ధిలో ప్రత్యేక ముద్రవేసుకోవాలని ఎంపీ ఆకాంక్షించారు.

జూ పార్కు అభివృద్ధికి కృషి : ఎంపీ శ్రీభరత్



జూలో పర్యటిస్తున్న ఎంపీ శ్రీభరత్

ఆరిలోవ, మే 1 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలను ప్రపంచ స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఎం.శ్రీభరత్ తెలిపారు. గురువారం జూను సందర్శించిన ఆయన జంతువుల సేకరణ, ఆరోగ్య పరిరక్షణ, చేపడుతున్న అభివృద్ధి పనులపై అటవీ సంరక్షణాధికారి మహ్మద్ దివాన్, జూ క్యూరేటర్ మంగమ్మను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పక్కాగా చేపట్టడంతో పాటు, వృక్ష, జంతుజాలం పెంపొందించడానికి కృషి చేయాలని, జంతు సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ సంర్భంగా అధికారులు జూలో చేపట్టనున్న పలు ప్రాజెక్టులపై ఎంపీకి వివరించారు. జూ అభివృద్ధికి పలు కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలతో చర్చించి ఆయా కంపెనీల సీఎస్ఆర్ నిధులు మంజూరేచేసేలా కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. అనతరం యానిమాల్ కీపర్ల సమస్యలను తెలుసుకున్నారు. సందర్శకులతో ముచ్చటించారు. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మరిన్ని సౌకర్యాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జూలో జంతువుల దత్తత కార్యక్రమాన్ని ప్రశంసించారు. అసిస్టెంట్ క్యూరేటర్లు గోపి, గోపాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే సింహగిరి ఘటన

» ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ » సంఘటన స్థలాన్ని పరిశీలించిన వైసీపీ నేతలు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు

సింహాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి) : చందనోత్సవం రోజున సింహగిరిపై గోడ కూలిన సంఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యమే కనిపిస్తోందని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఇతర వైసీపీ నేతలతో కలిసి గురువారం సింహగిరిపై గోడకూలిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యం, అవగాహనా లోపంతో జరిగిందన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున తిరుమలలో, చందనోత్సవంలో సింహగిరిపై భక్తులు మృతి చెందడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యమే నన్నారు. మాజీ ఎమ్మెల్యేలు అదీప్‌రాజ్, కరణం ధర్మశ్రీ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, జియ్యాని శ్రీధర్, పేడాడ రమణి, ఈశ్వరరావు, వరంబాబు, సత్తిబాబు, అదిరెడ్డి, పాల్గొన్నారు.

ఎండీయూ వాహనాల తనిఖీ



వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అన్ని చౌక డిపోల పరిధిలో గురువారం నుంచి బియ్యం కార్డుదారులకు సరకుల పంపిణీ ప్రారంభమైంది. దీంతో సర్కిల్-1 చెంగలరావుపేటలో ఎండీయూ ద్వారా సరకుల పంపిణీని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి భాస్కరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈపోస్ మిషన్‌ను పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని వీధులకు సరకులు అందజేయాలని ఆదేశించారు.

హనుమంతువాక జంక్షన్‌లో కారును ఢీకొన్న లారీ



కారును ఢీకొన్న లారీ

ఆరిలోవ మే 1 (ఆంధ్రజ్యోతి) : హనుమంతువాక జంక్షన్‌లో గురువారం ఉదయం ఓ కారును వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొంది. దీంతో కారు వెనుక భాగం పాడైంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

పాత డెయిరీ ఫారం నుంచి వెంకోజీపాలెం వెళ్లే మార్గం గురువారం ఉదయం అదే మార్గంలో అతి వేగంతో వచ్చిన ఓ లారీ అదుపు తప్పి కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని ఆరిలోవ సీఐ ప్రసాద్ తెలిపారు. కారు వెనుక భాగం పాడైంది. లారీ అతి వేగమే ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా ఈ మార్గంలో కొంతసేపు ట్రాఫిక్ నిలచిపోయింది. పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

సినిమా గైడ్

● **హిట్** : జగదాంబ, సంగం, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
● **రెట్రో** : మెలోడి, శరత్, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి)
● **అర్జున్ సన్నాఫ్ వైజయంతి** : సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
● **ఓదెల-2** : శ్రీలీలామహల్, సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
● **కోర్ట్** : వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 16, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 26, పచ్చిమిర్చి 24, కాకరకాయలు 34, బీరకాయలు 34, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 26, క్యాబేజి 14, క్యారెట్ 30 దొండకాయలు 26, బంగాళ దుంపలు 17, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది)44, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 52, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 26, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడ దుంపలు 34, కంద 80, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 18, మామిడి అల్లం 48, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	445
విజయనగరం	449
శ్రీకాకుళం	449

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	115
లైవ్ ధర	135
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250

రెండు సొసైటీలకు పర్సన్ ఇన్‌చార్జుల గడువు పొడిగింపు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మధురవాడ, కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జుల పదవీకాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విశాఖ డివిజనల్ సహకార అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉన్న ఎం.రమేష్‌బాబు మధురవాడ సొసైటీకి, ఎస్ఎస్ఎస్ చంద్రశేఖర్ కొత్తపాలెం సొసైటీకి పర్సన్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. వీరి పదవీకాలం ఈ ఏడాది అక్టోబరు 30వ తేదీ వరకూ పొడిగించారు. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గత ప్రభుత్వం రాజకీయ పార్టీ ప్రతినిధులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించింది. గత ఏడాది కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాజకీయ పార్టీ ప్రతినిధులను తప్పించి సహకార శాఖ అధికారులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించింది. ఈ క్రమంలో గత ఏడాది నవంబరు 30న మధురవాడ, కొత్తపాలెం సొసైటీలకు అధికారులను నియమించింది. వారి పదవీకాలం బుధవారంతో ముగియడంతో మరో ఆరు నెలలు పొడిగించింది.

ఈపీడీసీఎల్ పరిధిలో 10 వేల సోలార్ ప్లాంట్లు

» సీఎండీ పృథ్వీతేజ్



సీతమ్మధార, మే 1, (ఆంధ్రజ్యోతి): ఈపీడీసీఎల్ పరిధిలో పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, రికార్డు సృష్టించామని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాయంతో సబ్సిడీపై గ్రిడ్ కనెక్టెడ్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను అందిస్తున్న పీఎం సూర్యఘర్ పథకానికి అద్భుత స్పందన వస్తోందన్నారు. ఇప్పటివరకు 33,556 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన పదివేల ప్లాంట్లను గృహ వినియోగదారులకు ఏర్పాటు చేయడం ద్వారా రూ.77 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఈ పథకంలో భాగంగా కిలో వాట్ సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాలనుకొనే వారికి ఇంటి పైకప్పుపై కనీసం 100 చదరపు అడుగుల స్థలం ఉండాలన్నారు. వారికి రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలో వాట్లకు గరిష్ఠంగా రూ.78 వేలు సబ్సిడి అందిస్తున్నామని వివరించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఈఎంఐ పద్ధతిలో తక్కువ వడ్డీకి బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. పీఎం సూర్యఘర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకొని, ఎంపానల్ అయిన 347 మంది వెండర్లలో నచ్చిన వారి వద్ద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.

బాలల్లో జ్ఞాపకశక్తి పెరుగుదలకు కళలు దోహదం

» కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ ఆచార్య హరిరామమూర్తి



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న హరిరామమూర్తి తదితరులు

పెదవాల్తేరు, మే 1 (ఆంధ్రజ్యోతి) : బాలల్లో జ్ఞాపశక్తి పెరగడానికి సాంస్కృతిక కళలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ కూచిపూడి కళాకారులు కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ ఆచార్య హరిరామమూర్తి పేర్కొన్నారు. గురువారం ఈస్టు పాయింట్ కాలనీలో గల ఎంఎల్‌బీటీ పాఠశాలలో జరిగిన 37వ బాలల విజ్ఞాన వికాస శిక్షణా శిబిరాన్ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాల్యం నుంచి లలిత కళల పట్ల చిన్నారులకు తర్ఫీదు ఇస్తే ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సాధారణ విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. 1000 ఏళ్ల కూచిపూడి వారసత్వాన్ని బాలలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. నేటి సాంకేతిక యుగంలో సెల్‌ఫోన్లు, టీవీల వంటివాటికి బందీలవుతున్న బాలలకు ఇలాంటి శిబిరాల వల్ల చక్కని అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ శిబిరంలో లలిత కళలు నృత్యం, చిత్రలేఖనం, భగవద్గీత, భాగవతం, విష్ణు సహస్రనామం కథలు తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ శిబిరం మే 31 వరకూ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌కె.మధురవాణి, దక్షిణామూర్తి, కామేశ్వరరావు, రాజు గణపతి పాల్గొన్నారు.

కారు ఢీకొని జింకకు గాయాలు



కారు ఢీకొని అపస్మారక స్థితికి చేరిన జింక

సాగర్‌నగర్, మే 1 (ఆంధ్రజ్యోతి): బీచ్‌రోడ్డు జూపార్కు సమీపంలో గురువారం రోడ్డు దాటుతున్న జింకను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జింకకు తీవ్రగాయాలై అపస్మారక స్థితికి చేరుకుంది. వాహనచోదకులు గమనించి జింకకు సపర్యలు చేయడంతో కొద్దిసేపటి తరువాత కోలుకుంది. ఇటీవల తరచూ జింకలు జాతీయ రహదారి పైకి వస్తుండడంతో ప్రమాదాలకు గురవుతున్నాయి. మరికొన్ని కుక్కల బారిన పడుతున్నాయి. ఎండాడ జాతీయ రహదారిపై ఇటీవల ఓ జింకను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందింది. కుక్కల దాడిలో మరొకటి మృత్యువాత పడింది. ఈ నేపథ్యంలో జింకల సంరక్షణకు అటవీశాఖ అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

సింహాచలేశుడి ఒలుపు చందనం 97 కేజీలు

సింహాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి): అప్పన్న స్వామి ఒలుపు చందనం 97 కిలోలు వచ్చినట్టు ఏఈఓ ఎన్.ఆనందకుమార్ వెల్లడించారు. ఏడాది పొడవునా స్వామివారికి పైపూతగా ఉండి ప్రత్యేక పూజలను అందుకోవడంతో ఒలుపు చందనాన్ని భక్తులు మహాప్రసాదంగా భావిస్తారు. ఈ చందనాన్ని ప్యాకెట్లుగా త్వరలోనే సింహగిరిపై ప్రత్యేక కౌంటర్ల ద్వారా భక్తులకు విక్రయించనున్నట్టు ఏఈఓ ప్రకటించారు. చందనం ప్యాకెట్ ధర, బరువు వివరాలను త్వరలో వెల్లడిస్తామన్నారు.

యువకుడి ఆత్మహత్య

సీతంపేట, మే 1, (ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలం కావడంతో మనస్తాపానికి గురై యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని అక్కయ్యపాలేనికి చెందిన కొణతాల లోక్ నరేంద్ర (29) కారు డ్రైవర్. ఇటీవల ఓఅమ్మాయిని ప్రేమించాడు. ఈ విషయం ఇంట్లో చెప్పాడు ఈలోగా ఆ అమ్మాయికి మరో సంబంధం కుదిరింది. దీంతో రెండిళ్లలో గొడవలు జరిగి పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. ప్రేమించిన అమ్మాయి దక్కదనే మనస్తాపంతో గురువారం నరేంద్ర ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకున్నాడు. సీఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): రైల్లో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది పట్టుకుని 11 కిలోల గంజాయి సంచులను స్వాధీనం చేసుకున్నారు. ప్లాట్‌ఫామ్‌లపై తనిఖీలు చేస్తుండగా ఉత్తరప్రదేశ్‌కు ఆసిఫ్ గంజాయితో పట్టుబడ్డాడని, కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామన్నారు.

జనసేన సభ్యత్వ కార్డులు పంపిణీ

మహారాణిపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 29వ వార్డులో జనసేన నాయకుడు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు గురువారం సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ప్రమాద బీమా ఉంటుందన్నారు.

'పీఎఫ్ సమస్య పరిష్కరించాలి'

మహారాణిపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యలను పరిష్కరించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఐక్య వేదిక డిమాండ్ చేసింది. గురువారం పీఆర్‌టీయూ, ఎస్‌టీయూ నాయకులు డి.గోపీనాథ్, ఇమంది పైడిరాజు, తదితరులు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎఫ్ సొమ్మును ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయడంతో రుణాలను త్వరితగతిన అందించాలని కోరారు.

ప్రత్యేక రైళ్లకు అదనపు కోచ్‌లు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): వేసవి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు రైళ్లకు తాత్కాలికంగా అదనపు కోచ్‌లు జత చేస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఈనెల 4 నుంచి 25 వరకు విశాఖ-బెంగళూరు ప్రత్యేక రైలుకు (08581) ఒక థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, బెంగళూరు-విశాఖ రైలుకు (08582) ఈనెల 5 నుంచి 26 వరకు ఒక థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, విశాఖ-కర్నూలు సిటీ రైలుకు (08545) ఈనెల ఆరు నెంచి 27 వరకు థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, కర్నూలు సిటీ-విశాఖ రైలుకు (08546) ఈనెల ఏడు నుంచి 28 వరకుథర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, విశాఖ-చర్లపల్లి రైలుకు (08579) ఈనెల 2 నుంచి 30 వరకు థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, చర్లపల్లి-విశాఖ ప్రత్యేక రైలుకు (08580) ఈనెల మూడు నుంచి 31 వరకు థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్ జత చేశామన్నారు.

రేపటి నుంచి గ్రూప్ 1 మెయిన్స్

మహారాణిపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల మూడో తేదీన ప్రారంభం కానున్నాయి. ఆనందపురం ఏక్యూజే సెంటర్, మధురవాడలోని సాంకేతిక ఇనిస్టిట్యూట్‌లో ఈనెల 9వ తేదీవరకు జరగనున్నాయని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు జాయింట్ కలెక్టర్‌ను కో ఆర్డినేటింగ్ ఆఫీసర్‌గా నియమించారు. అభ్యర్థులను ఉదయం 8.30 నుంచి 9.45 గంటలలోగానే అనుమతిస్తారని, ఆ తరువాత అవకాశం ఉండదన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూమ్ 0891 2590100, 0891 2590102 నంబర్లకు అభ్యర్థులు తమ సమస్యలను తెలియజేవచ్చునని వివరించారు.

సవరణ

ది.30-4-2025 ఆంధ్రజ్యోతి దిన పత్రిక నందు ది కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లి.నెం.సి.750 విశాఖపట్నం బ్రాంచ్‌కి సంబంధించిన SARFAESI యాడ్ నందు రిజర్వు ధర రూ.లు నందు రూ.3,67,00,000/- గాను, రూ.3,67,00,00 ప్రచురించబడినది. రూ.3.67,00,000/-గా చదువుకోగలరు.

ఆథీకృత, అధికారి
ది.కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్.బ్యాంక్

అసంపూర్తిగా సామాజిక భవన నిర్మాణం

- నిధులు చాలకపోవడమే కారణం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- శ్రీనివాసనగర్ వాసుల అసంతృప్తి


శ్రీనివాసనగర్‌లో అసంపూర్తిగా నిలిచిన సామాజిక భవనం

అక్కయ్యపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 43వ వార్డు శ్రీనివాసనగర్‌లో ప్రజారోగ్య కేంద్రం మేడపై అదనపు అంతస్తు నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గ్రౌండ్ ఫ్లోర్ ప్రజారోగ్య కేంద్రం, మొదటి అంతస్తు సచివాలయాలున్నాయి. రెండో అంతస్తు నిర్మించి అందులో ఆర్పీలు సమావేశాలు, కల్యాణ మండపం కోసం నిర్వహిస్తామని గతంలో ప్రకటించారు. ఇప్పటివరకూ రూ.38 లక్షలు ఖర్చు చేశారు. పిల్లర్లు, స్లాబ్ వేసి పనులు నిలిపివేశారు. నిధులు చాలకపోవడమే దీనికి కారణమని పలువురు చెబుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఈ భవనంపై అదనపు అంతుస్తు నిర్మించేందుకు శంకుస్థాపన జరిగింది. ఆ తర్వాత భవన నిర్మాణాన్ని కొంత నిర్మించి మిగతాది వదిలేశారు. మిగతా భాగాన్ని మళ్లీ నిర్మించేందుకు నిధులు కేటాయించాలని జీవీఎంసీ కమిషనర్‌ను కోరినట్టు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ తెలిపారు. ఆ నిధులు మంజూరైన వెంటనే ఈ నిర్మాణం పునః ప్రారంభిస్తామని తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని స్థానికులు కోరుతున్నారు.

అమరావతితో ఆంధ్రుల కల సాకారం

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ


సమావేశంలో మాట్లాడుతున్న గండి బాబ్జీ, టీడీపీ నాయకులు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా శుక్రవారం అమరావతి రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభమవుతున్నాయని దీంతో ఆంధ్రుల కల నిజమవనున్నదని ఏపీ కోఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి అనేక వసతులతోపాటు గ్రీన్ సిటీగా రూపుదిద్దుకుంటుందన్నారు. దేశంలో తొలిసారిగా సౌరవిద్యుత్ వినియోగించుకునేలా నిర్మిస్తారన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తంచేశారు. సుమారు లక్ష కోట్లతో అమరావతి నగరం ఆవిష్కృతమవుతుందన్నారు. వైసీపీ పాలనలో మాజీ సీఎం జగన్ అమరావతిపై విషం కక్కారన్నారు. దొంగలను ఉసిగొల్పి అక్కడి నిర్మాణ సామగ్రిని ఎత్తుకుపోయేలా ప్రోత్సహించారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల చిచ్చుపెట్టారన్నారు. ప్రస్తుతం కేంద్ర సహకారంతో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు శరవేగంగా దూసుకుపోతోందన్నారు. సమావేశంలో టీడీపీ ఉత్తరాంధ్ర జోన్ మీడియా కో ఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మినేని మోహన్, నగర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జయరాజ్ జాన్ పాల్గొన్నారు.

సింహగిరిపై ఘటన దురదృష్టకరం

- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్


మాట్లాడుతున్న మూర్తియాదవ్

సీతంపేట, మే 1, (ఆంధ్రజ్యోతి): క్లౌడ్ బరస్ట్ కారణంగా సింహా చలంలో బుధవారం భారీ వర్షం కురిసిందని, దీంతో సింహగిరిపై వర్షం నీరు కింది భాగానికి ప్రవహించిందని, ఈ క్రమంలో రూ.300 క్యూలైన్ దగ్గర గోడ కూలిపోవడంతో ఏడుగురు మృతి చెందారని, ఇది దురదృష్టకర పరిణామమని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. గురువారం పౌర గ్రంథాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సింహాచలం కొండపై అభివృద్ధి పనులు 'ప్రసాద్' పథకం కింద చేపట్టారని, ఈ స్కీమ్ పర్యాటకశాఖ ఆధీనంలో ఉంటుందన్నారు. కొండ మీద అభివృద్ధి పనులు పర్యాటక శాఖాధికారి కె.రమణ పర్యవేక్షిం చారని, కూలిపోయిన గోడ కూడా పర్యాటకశాఖ ఇంజనీర్ల ఆధ్వర్యంలోనే నిర్మించిందన్నారు. ఈ సంఘటనకు కారణమైన వారందరిపై చర్యలు చేపట్టాలన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఇప్పటికే పరిహారం ప్రకటించిందని చెప్పారు.

120 మందికి వైద్య పరీక్షలు

అక్కయ్యపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 42వ వార్డు రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీసాయి ధ్యానమందిరంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.. ఈ మేరకు ఓమ్ని గిగ్గల్స్ ఆస్పత్రి, వాసన్ ఐ కేర్ సుమారు 120 మందికి బీపీ, షుగర్, నేత్ర పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు. అలాగే అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, ఆస్పత్రుల ప్రతినిధులు చంటి, ఉదయ్, గోవింద్, నరేష్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో ముందుకు సాగుదాం


కార్యక్రమంలో పాల్గొన్న ఐఎఫ్‌టీయూ నాయకులు

అల్లిపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): మేడే స్ఫూర్తితో కార్మికవర్గం ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. జ్ఞానాపురం, అల్లిపురంలో మే డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సీపీఐ కార్యాలయంలో జేవీ ఎర్ర జెండాను ఎగురవేశారు. జ్ఞానాపురంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. అంతకుముందు కార్మికులు కంచరపాలెం మెట్ట నుంచి జ్ఞానాపురం వరకు ర్యాలీ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు చేయాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఎం. వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంకీర్తనా వైభవం పుస్తకం ఆవిష్కరణ


సంకీర్తనా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

డాబాగార్డెన్స్, మే 1 (ఆంధ్రజ్యోతి): ముత్యమాంబ ఆలయ ఆవరణలో జగద్గురు ఆదిశంకరాచార్యుల 1136వ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనిక సంస్థ అధినేత డి.శివకుమార్ సారథ్యంలో వేంకటేశ్వరస్వామి అష్టోత్తర గోవిందనామాలు, తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత విశేషాలతో రూపొందించిన 'సంకీర్తనా వైభవం' పుస్తకాన్ని డాక్టర్ సందీప్ ఆవిష్కరించారు. అనంతరం ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్ మాట్లాడుతూ ఈశ్వరాంశతో అవతరించి పాదయాత్రలో ఈశ్వరతత్వాన్ని, అద్వైత సిద్ధాంతాన్ని చాటిచెప్పిన ఘనత ఆది శంకరాచార్యులవారికే దక్కుతుందన్నారు. డా.సందీప్ మాట్లాడుతూ సంకీర్తనా వైభవం వంటి పుస్తకాల వల్ల ఆధ్యాత్మికభావన అలవడుతుందన్నారు. కార్యక్రమంలో ఎం.నాయుడు, హేమ లావణ్య, సాహితి, రాజేశ్వరి, నరీనా తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో ఘనంగా ఎంసీవో స్వర్ణోత్సవం


స్వర్ణోత్సవంలో డీఆర్ఎం లలిత్ బొహ్రా, కమోడోర్ ఫెర్నాండెజ్, అధికారులు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : విశాఖ రైల్వే స్టేషన్‌లో మూవ్‌మెంట్ కంట్రోల్ ఆఫీసు (ఎంసీవో) స్వర్ణోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. భారత సాయుధ దళాల సిబ్బంది, అలాగే సాయుధ దళాల సిబ్బందిపై ఆధారపడిన వారికి హెల్ప్ డెస్క్ పని చేస్తున్న ఎంసీవోను ప్రారంభించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా స్వర్ణోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ హెల్ప్ డెస్క్ డిఫెన్స్ కోటా కింద రైలు రిజర్వేషన్ సహాయం, సాయుధ దళాల నియామకాల సమయంలో రిపోర్టింగ్ పాయింట్‌గా పనిచేస్తుంది. విశాఖ రైల్వే స్టేషన్‌లో జరిగిన స్వర్ణోత్సవానికి డీఆర్ఎం లలిత్ బొహ్రా, కమోడోర్ ఎల్ఎం.ఫెర్నాండెజ్, వీఎస్ఎం డైరెక్టర్ జనరల్ వర్మ, కమాండర్ అశోక్ గొట్టాపు, లాజిస్టిక్ ఆఫీసర్ రణ్ విజయ్, వాల్తేరు రైల్వే ఏడీఆర్ఎంలు మనోజ్‌కుమార్ సాహు, ఇ.శాంతారామ్, సాయుధ దళాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సామాజిక పింఛన్లు పంపిణీ


పింఛను అందిస్తున్న కార్పొరేటర్ వీరారావు


పింఛను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కార్తీక్


పింఛన్ అందిస్తున్న కార్పొరేటర్ గోవింద్

అక్కయ్యపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 27వ వార్డులోని వివిధ సచివాలయాల పరిధుల్లో అడ్మిన్లు, కార్యదర్శుల ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగులు, వృద్ధాప్య, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు గొలగాని వీరారావు బుజ్జి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే 2023, డిసెంబరు 1 నుంచి 2024, అక్టోబరు 31 మధ్యకాలంలో భర్త పింఛన్ పొందుతూ మృతి చెంది ఉంటే సంబంధిత పింఛన్‌దారుడి భార్య మరణ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి పింఛన్ పొందవచ్చుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయాల కార్యదర్శులు సురేష్, మురళి, అనిల్, గౌరి, టీడీపీ వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మీశివప్రసాద్, మజ్జి వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

54వార్డులో...

కంచరపాలెం: జీవీఎంసీ 54వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి నేతలు గురువారం ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. టీడీపీ వార్డు అధ్యక్షుడు కుట్టా కార్తీక్, సచివాలయ సిబ్బంది శంకర్, కుమార్, గోవింద్, కిశోర్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. జీవీఎంసీ 48వ వార్డులో ఇంటింటికీ పింఛన్లను వార్డు కార్పొరేటర్ గంకల కవిత అందజేశారు. కార్యక్రమంలో గంకల అప్పారావు పాల్గొన్నారు.

25వ వార్డులో...

సీతంపేట, మే 1, (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 25వ వార్డు సీతంపేట ప్రాంతంలో కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ పింఛన్ల పంపిణీ చేపట్టారు. వార్డులోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందచేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇసురపు వెంకటలక్ష్మి, సీనియర్ నాయకులు, సచివాలయం సెక్రటరీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన ఔషధి కేంద్రం ప్రారంభం


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీతంరాజు సుధాకర్

సీతమ్మధార, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 24వ వార్డు నక్కవానిపాలెం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గల రోడ్డులో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి జనరిక్ మందుల దుకాణాన్ని టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ప్రారంభించారు. తక్కువ ధరలో మందులు అందించేందుకు ప్రధాని మోదీ ఆశయాన్ని అనురించి శ్రీనివాస్, లక్ష్మి ఈ దుకాణాన్ని ఏర్పాటు చేశారన్నారు. కేంద్రప్రభుత్వం నేరుగా తక్కువ ధరలకు మందులు అందజేస్తుందన్నారు.

నగరంలో వర్షం


సుజాతనగర్‌లో కురుస్తున్న వర్షం

నగరంలో గురువారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచీ ఎండవేడి, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఉపశమనం కలిగించింది. రాత్రి 11.30 గంటల తరువాత భారీ గాలులతో కూడిన వర్షం కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. - విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి


కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న వాకర్లు

అక్కయ్యపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి): పహ ల్గాంలో జరిగిన ఉగ్ర దాడి మృతులకు గురువారం సాయంత్రం రైల్వే న్యూ కాలనీలో బీజేపీ 42వ వార్డు అధ్యక్షుడు గురు గోవింద్ సింగ్ ఆధ్వర్యంలో వాకర్లు 30 అడుగుల జాతీయ పతాకం, కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గురుగోవింద్ సిం గ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో పాటు ఆయన తీసుకుంటున్న నిర్ణయాలకు బాసటగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో రైల్వే న్యూ కాలనీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, నిర్మల స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఆద్యంతం గందరగోళం

... 5వ పేజీ తరువాయి

ఒకరు ఇక్కడే అనేక సంవత్సరాలు ఈఓగా పనిచేసి ప్రస్తుతం దేవదాయ శాఖ ఇన్‌చార్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్న రామచంద్రమోహన్, మరొకరు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు. వారికి ఉత్సవాల నిర్వహణలో అపార అనుభవం ఉంది. కమిషనర్ కూడా గత వారం రోజులుగా ఇక్కడే ఉండి అన్నీ చూసుకుంటున్నారు. ఇంత పెద్ద ఉత్సవాలు ఒకరిద్దరి చేతులు మీదుగా కాకుండా ఎక్కువ మంది బాధ్యతలు పంచుకొని ఉంటే బాగుండేదని, ఈఓ త్రినాథ్‌కు సెలవు ఇవ్వకుండా ఉండాల్సిందని సీనియర్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించినా క్షేత్రస్థాయిలో ఉండి చూసుకోవలసింది దేవదాయ శాఖ అధికారులే కావడం వల్ల ఇప్పుడు నింద వారిపైనే పడింది. ప్రభుత్వం నలుగురు మంత్రులతో కమిటీని నియమించింది. వారంతా ఒకసారి సమావేశం నిర్వహించారు. ఆ తరువాత అన్నీ హోం మంత్రి వంగలపూడి అనితే చూసుకున్నారు. ప్రమాద ఘటన జరిగిన తరువాత రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇప్పటివరకూ కనిపించలేదు. అనగాని సత్యప్రసాద్ స్వామి దర్శనం చేసుకొని వెళ్లిపోయారు. ఎవరూ తమకు పట్టని వ్యవహారంలానే భావించారు. సహాయక చర్యల నుంచి మృతదేహాలకు పోస్టుమార్టం వరకూ హోం మంత్రి అనిత దగ్గరుండి చూసుకున్నారు. భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అడపాదడపా వెళ్లి ఏర్పాట్లను అడిగి తెలుసుకుంటూనే ఉన్నారు. ఇక ఎంపీ ఎం.శ్రీభరత్‌కు ఈ ఉత్సవ ఏర్పాట్లలో భాగస్వామ్యమే కల్పించలేదు. ఆయన్ను ఏ సమావేశానికీ ఆహ్వానించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇంజనీర్ల ఇష్టారాజ్యం

... 5వ పేజీ తరువాయి

వచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఉన్నతాధికారులంతా ఆ కోవకు చెందినవారే. దేవస్థానం టెండర్ల ద్వారా పిలిచే పనులకు అసలు ఖర్చు కంటే రెండు రెట్లు అధికంగా అంచనా వ్యయం రూపొందిస్తారు. వాటిని లెస్‌కు ఇచ్చామని చెబుతారు. ఆ పనులు చేయడం వల్ల కాంట్రాక్టర్లకు 30 శాతం మిగులుతుంది. అందుకే ఇక్కడి పనులకి ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తారు.

అసలు కంటే కొసరు ఎక్కువ

దేవస్థానంలో నిర్మాణాల ద్వారా వచ్చే కమీషన్లు కంటే ఉత్సవాల సమయంలో చేపట్టే పనుల ద్వారా ఇంజనీరింగ్ అధికారులకు బాగా గిట్టుబాటు అవుతుంది. పెండాళ్లు, క్యూలైన్లు, లైటింగ్, ప్రసాదాల తయారీ వంటి పనుల్లో ఎక్కువ మిగులుతుంది. అందుకే ఇక్కడే పనిచేయడానికి వారు ఇష్టపడతారు. తాజాగా నిర్వహించిన చందనోత్సవంలో వీవీఐపీలకు ఏసీ బస్సులు, ఇన్నోవా కార్లు నడుపుతామని టెండర్లు పిలిచి 24 గంటల ముందు నచ్చిన వారికి కాంట్రాక్టు ఇచ్చుకున్నారు. రెగ్యులర్‌గా వాహనాలు సమకూర్చే వారిని కాదని వేరే వారికి అప్పగించారు. ఈ కాంట్రాక్ట్‌లోనే వారికి రూ.లక్షలు మిగిలిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఉత్సవం ద్వారా ఇంజనీరింగ్ విభాగానికే కమీషన్ల రూపంలో రూ.లక్షలు ముట్టాయని ప్రచారం జరుగుతోంది.

ఆ పనుల్లో వైసీపీ కాంట్రాక్టర్

ప్రసాద్ పథకం కింద చేపట్టిన పనులను అనంతరావు అండ్ కో సంస్థ దక్కించుకుంది. కాంట్రాక్టర్ పేరు లక్ష్మణరావు. ఈ పనుల్లో కొన్నింటిని సబ్ లీజుకు ఇచ్చారు. వాటిని వైసీపీ కార్పొరేటర్ ఒకరు చేస్తున్నారు. తాజాగా జరిగిన ఘటనలో వైసీపీ వారి హస్తం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది.

ల్యాబ్ రిపోర్ట్ లేకుండానే తదుపరి పనులు

కాంట్రాక్టర్లు చేసిన పనులను ఇంజనీరింగ్ అధికారులు శాంపిల్ తీసి లేబరేటరీ టెస్ట్‌కు పంపించాలి. నివేదిక ఆధారంగా తదుపరి పనులు కొనసాగించాలి. కానీ జోడుభద్రాలు వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, మెట్లకు సంబంధించిన నమూనాలు పరీక్షకు పంపలేదు. ఆ తరువాత అక్కడే మరికొన్ని పనులు అదే కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఈ వ్యవహారంలో ఎవరిపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

4న నీట్

... 5వ పేజీ తరువాయి

విభాగం, ఇంజనీరింగ్ మెయిన్ బిల్డింగ్, న్యూక్లాస్‌రూమ్ కాంప్లెక్స్, ఇంజనీరింగ్ కళాశాలలో అల్గారిధమ్ భవనం, సివిల్ ఇంజనీరింగ్ విభాగాల్లో కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఇంకా తాటిచెట్లపాలెంలో 'ఆంధ్రజ్యోతి' కార్యాలయం వెనుక ఉన్న కేంద్రీయ విద్యాలయం (వాల్తేర్), మల్కాపురం గాంధీగ్రామ్, మర్రిపాలెం, ఎన్ఏడీ, ఉక్కునగరాల్లోని కేంద్రీయ విద్యాలయాల్లో కేంద్రాలు ఏర్పాటుచేశారు.

దుకాణాలకో దండం!

... 5వ పేజీ తరువాయి

అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి స్వస్తి పలికి నిర్ణీత ధర నిర్ణయించి, దరఖాస్తులు ఆహ్వానించి, లాటరీ ద్వారా దుకాణాలు కేటాయిస్తే మేలని వ్యాపారులు సూచిస్తున్నారు. దీనివల్ల అనారోగ్యకరమైన పోటీ తప్పుతుందంటున్నారు. వీఎంఆర్‌డీఏ వ్యాపార సంస్థలా మారడం, ఉద్యోగులు సొంత ప్రయోజనాలు చూసుకోవడంతో కనీస ఆదాయం రాకపోవడమే కాకుండా, రూ.లక్షల్లో అద్దె ఎగ్గొట్టే వారి సంఖ్య పెరుగుతోంది.

నగరంలో వీఎంఆర్‌డీఏకు చెందిన అనేక వాణిజ్య సముదాయాల్లో పదుల సంఖ్యలో దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు తగు నిర్ణయం తీసుకుని, వేలం ప్రక్రియను పక్కనబెట్టి నిర్ణీత ధరకు అద్దెకు ఇస్తే దుకాణాలకు డిమాండ్ పెరగడంతో పాటు, సంస్థకు భారీగా ఆదాయం సమకూరుతుంది.

భీమిలి బీచ్‌రోడ్డులో యూనిటీ మాల్

... 5వ పేజీ తరువాయి

థియేటర్లు, రిటైల్ స్టోర్లు, రెస్టారెంట్లు, రిక్రియేషన్ జోన్, ఫిట్‌నెస్ సెంటర్, బ్యాంకు శాఖలు, ఫర్నీచర్ స్టోర్లు ఉంటాయి. వన్ డిస్ట్రిక్టు వన్ ప్రొడక్టు, దేశంలో తయారుచేసే చేతివృత్తులు ఈ మాల్‌లో విక్రయిస్తారు. ఉదాహరణకు ఏటికొప్పాక బొమ్మలు, ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాలు, ఈశాన్య భారతంలో చేతివృత్తి ఉత్పత్తులు వంటివి ఇక్కడ అమ్మనున్నారు. దేశీయంగా భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తులకు ప్రోత్సాహం, పర్యాటం అభివృద్ధి పీఎం ఏక్తా మాల్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని చేనేత, జౌళి శాఖ అధికారులు పేర్కొన్నారు.

అక్రమంగా డీజిల్ నిల్వ

... 5వ పేజీ తరువాయి

పెట్రోల్ బంకుల నిర్వాహకులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆటోనగర్‌లోని గోడౌన్‌పై విజిలెన్స్ అధికారులు గురువారం దాడి చేయగా 20 వేల లీటర్ల డీజిల్ లభ్యమైంది. దానిని ఎక్కడి నుంచి కొనుగోలు చేశారనే దానిపై సరైన ఆధారాలు చూపలేదు. అలాగే గోడౌన్‌కు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, జీఎస్‌టీ సర్టిఫికెట్ కూడా లేదని గుర్తించారు. డీజిల్‌ను దొంగచాటుగా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి తక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. దీంతో జీఎస్టీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు వచ్చి రూ. పది లక్షలు జరిమానా విధించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు 6ఏ కేసు నమోదుచేశారు.

ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

» కార్మిక సంఘాల నేతల పిలుపు » పలు చోట్ల ఘనంగా మే డే » పతాకాలు ఆవిష్కరణ



మద్దిలపాలెం : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు



ఆరిలోవ : జూ పార్కు వద్ద నిర్వహించిన వేడుకల్లో నినాదాలు చేస్తున్న ఆర్కేఎస్వీ కుమార్ తదితరులు



వెంకోజీపాలెం : మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ

వెంకోజీపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులందరూ ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కార్మికులను కోరారు. మేడే సందర్భంగా గురువారం ఇసుకతోట జంక్షన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పతాకాన్ని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ ఎగరవేశారు. అనంతర ఆయన మాట్లాడుతూ 1885లో చికాగో నగరంలో కార్మికులు తమ హక్కుల సాధన కోసం తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి పోరాడి ఆనాడు ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నారన్నారు. ఆ పోరాట సమయంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన కార్మికుల రక్తం నుంచి పుట్టిందే ఎర్రజెండా అని పేర్కొన్నారు. 140 సంవత్సరాల చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు కార్మికుల హక్కులను హరిస్తూ చట్టాలను తమ చుట్టాలుగా మార్చుకుని ఇంకా అదనంగా కార్మికుల శ్రమను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు గుడివాడ రామసూరిబాబు, నాగభూషణం, కలిశెట్టి భాస్కర్‌నాయుడు, గంగ్రెడ్డి సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ : మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణ కోసం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూవిశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ పిలుపునిచ్చారు.మే డే సందర్భంగా గురువారం ఇందిరా గాంధీ జూ లాజికల్ పార్కులో జూ కార్మికులతో కిసి మేడే నిర్వహించారు. సీఐటీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి జూలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాలేదన్నారు. వీరందరికీ రూ. 26 వేలు కనీసం వేతనం చెల్లించాలన్నారు. ఏదైనా ప్రమాదంజరిగితే జూ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులకు ఉండే హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ మే 20న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆ సమయంలో మొత్తం కార్మిక వర్గం పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జూపార్కు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పైడిరాజు, నరేష్‌రాజు, నర్సింగరావు, దిలీప్, అప్పలరెడ్డి తదితర జూ కార్మికులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

మే డే సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ తూర్పు నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కే రెహమాన్ పాల్గొని సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు అనువైన నిర్ణయాలకే ఆసక్తి చూపుతున్నాయని ఆరోపించారు. ఈ తరుణంలో కార్మికులంతా ఏకమై ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికుల హక్కుల కోసం ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో అన్ని సంఘాల కార్మికులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు ఎ.దేముడుమ్మ, ఆరిలోవ ఏరియా కార్యదర్శి కె.లక్ష్మణరావు, జిల్లా ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ కాసుబాబు, బి.పుష్పలత, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సందీప్, ప్రజా నాట్యమండలి నాయకులు చిరంజీవి, రవి, నారాయణ, రమణ, అచ్యుత్ రావు, బి.రాజు పాల్గొన్నారు.

మద్దిలపాలెంలో..

మద్దిలపాలెం : కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని మేడే స్ఫూర్తితో ఐక్యంగా తిప్పికొట్టాలని సీపీఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పిలుపునిచ్చారు. మేడే పురస్కరించుకుని గురువారం ఆయన మద్దిలపాలెం కార్యాలయంలో పతకావిష్కరణ చేసి మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుసంస్థలకు ధారాదత్తం చేయడంతో పాటు కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. బడా కంపెనీల యాజమాన్యలకు అనుకూలంగా కార్మిక చట్టాలను రూపొందిస్తోందని ఆరోపించారు. కార్మిక వ్యతికేక విధానాలను తిప్పికొట్టడానికి కార్మిక, కర్షక రంగాలు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.కుమారి, చలపతి, జీవీ రమణ, చంటి, రాజు, నాయుడు పాల్గొన్నారు.

వెంకోజీపాలెంలో..

వెంకోజీపాలెం : మే డే సందర్భంగా గురువారం హెచ్‌బీ కాలనీ ఆఖరి బస్టాప్ వద్ద ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోదీ వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కుదిస్తూ 44 కార్మిక చట్టాలు నాలుగు కోట్ల చట్టాలుగా మార్చి కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి సమయంలో కార్మికులంతా ఐక్యంగా ఉంటూ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్.మధురెడ్డి, రావి అశోక్, దువ్వి బాలు, పిన్నింటి కృష్ణ నాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమం

» సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీఐటీయూ ర్యాలీ

సిరిపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణ కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని, ఈనె 20న చేపట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు పిలుపునిచ్చారు. రైల్వే డీఆర్ఎం కార్యాలయం నుంచి ఆశీలమెట్ట వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మేడే ప్రదర్శన చేపట్టారు. ఎర్రజెండాలు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం 8 గంటల పనిదినం కోసం చికాగోలో కార్మికులు చేసిన పోరాటం ఫలించి కార్మికవర్గం చేసిన వీరోచిత పోరాటంలో 8 గంటల పనిదినాన్ని సాధించారన్నారు. కార్మిక హక్కులను, చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు.

లేబర్ కోడ్స్ రద్దు కోసం ఈనెల 20న చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి ఆర్కేఎస్వీకుమార్, జిల్లా కార్యదర్శి మణి, వెంకటరెడ్డి, సుబ్బారావు, కృష్ణారావు, కుమారి, అప్పలరాజు, నాయుడు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

జీవీఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మేడే నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కోలా వాణి ప్రియదర్శిని జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో యూనియన్ అధ్యక్షుడు పడాల రమణ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల హక్కుల సాధనకు ఈనెల 20న చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.సత్యనారాయణ, ఎస్.రమేష్, ఎల్.వెంకటేష్, కె.శివ, సుగుణాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏ చైర్మన్‌ను కలిసిన కోన తాతారావు



ప్రణవ్ గోపాల్‌ను సత్కరిస్తున్న తాతారావు

సిరిపురం, మే 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా నియమితులైన కోన తాతారావు గురువారం వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతారావును ప్రణవ్‌గోపాల్ అభినందించారు.తాతారావు సారథ్యంలో బ్యాంకు ప్రగతిపథంలో నడుస్తుందని ప్రణవ్ గోపాల్ అన్నారు. రైతులకు బ్యాంకు ద్వారా అండగా ఉండాలని సూచించారు.

ప్రాథమిక విద్యకు 'బాల్యం' కేంద్రాలు పునాది కావాలి

» మేయర్ పీలా శ్రీనివాసరావు



బాల్యం విద్యా కేంద్రాల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

వెంకోజీపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి) :ప్రాథమిక విద్యకు జీవీఎంసీ బాల్యం పాఠశాలలు పునాది కావాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబరులో బాల్యం విద్యా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న బాల్యం అధ్యాపకులు, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రాల్లో నమోదు శాతాన్ని పెంచేలా ఈ వేసవి సెలవుల్లో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. బాల్యం విద్యా కేంద్రాల్లో ఉన్నతమైన పూర్వ ప్రాథమిక విద్య అందిస్తూ తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతిలో పిల్లలను చేర్పించేలా విద్యార్థులను సంసిద్ధం చేయాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 3 నుంచి 5 సంవత్సరాల విద్యార్థులకు ఉత్తమ, ఆకర్షితమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించే విధంగా బాల్యం విద్యా కేంద్రాలు పని చేయాలన్నారు. అలాగే పిల్లలు బాల్యం కేంద్రంలో చేర్పించేందుకు ప్రభుత్వం వారికి కల్పించిన మౌలిక సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. బాల్యం విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించాలని, బాల్యం విద్యా కేంద్రాల పని తీరు ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగుగా ఉండాలని, బాల్యం కేంద్రాలను స్వయంగా సందర్శిస్తానని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యం విద్యా కేంద్రాల్లో నమోదు శాతం పెంచేందుకు, బాల్యం విద్యా కేంద్రాల్లో ఉచితంగా అందించే విద్య, ఇతర సౌకర్యాల వివరాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి, సంబంధిత రికార్డులను సిబ్బందికి మేయర్ అందించారు. కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, బాల్యం విద్యా పథకం ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ మోహన్ కుమార్ ఆవుపాటి, బాల్యం విద్యా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది. పాల్గొన్నారు.

హనుమంతువాక జంక్షన్‌లో కారును ఢీకొన్న లారీ



కారును ఢీకొన్న లారీ

ఆరిలోవ మే 1 (ఆంధ్రజ్యోతి) : హనుమంతువాక జంక్షన్‌లో గురువారం ఉదయం ఓ కారును వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొంది. దీంతో కారు వెనుక భాగం పాడైంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

పాత డెయిరీ ఫారం నుంచి వెంకోజీపాలెం వెళ్లే మార్గం గురువారం ఉదయం అదే మార్గంలో అతి వేగంతో వచ్చిన ఓ లారీ అదుపు తప్పి కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని ఆరిలోవ సీఐ ప్రసాద్ తెలిపారు. కారు వెనుక భాగం పాడైంది. లారీ అతి వేగమే ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా ఈ మార్గంలో కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

కారు ఢీకొని జింకకు గాయాలు



కారు ఢీకొని అపస్మారక స్థితికి చేరిన జింక

సాగర్‌నగర్, మే 1 (ఆంధ్రజ్యోతి): బీచ్‌రోడ్డు జూపార్కు సమీపంలో గురువారం రోడ్డు దాటుతున్న జింకను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జింకకు తీవ్రగాయాలై అపస్మారక స్థితికి చేరుకుంది. వాహనచోదకులు గమనించి జింకకు సపర్యలు చేయడంతో కొద్దిసేపటి తరువాత కోలుకుంది. ఇటీవల తరచూ జింకలు జాతీయ రహదారి పైకి వస్తుండడంతో ప్రమాదాలకు గురవుతున్నాయి. మరికొన్ని కుక్కల బారిన పడుతున్నాయి. ఎండాడ జాతీయ రహదారిపై ఇటీవల ఓ జింకను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందింది. కుక్కల దాడిలో మరొకటి మృత్యువాత పడింది. ఈ నేపథ్యంలో జింకల సంరక్షణకు అటవీశాఖ అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

నగరాభివృద్ధికి సహకరించండి

» ఎంపీ భరత్‌ను కోరిన మేయర్ పీలా శ్రీనివాసరావు



ఎంపీ భరత్‌తో మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): నగరాభివృద్ధిలో జీవీఎంసీ చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని ఎంపీ శ్రీభరత్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం ఎంపీను ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆదర్శ పాలనతో ప్రజలకు మౌలిక వసతుల కల్పన, నగరాభివృద్ధిలో ప్రత్యేక ముద్రవేసుకోవాలని ఎంపీ ఆకాంక్షించారు.

జూ పార్కు అభివృద్ధికి కృషి : ఎంపీ శ్రీభరత్



జూలో పర్యటిస్తున్న ఎంపీ శ్రీభరత్

ఆరిలోవ, మే 1 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలను ప్రపంచ స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఎం.శ్రీభరత్ తెలిపారు. గురువారం జూను సందర్శించిన ఆయన జంతువుల సేకరణ, ఆరోగ్య పరిరక్షణ, చేపడుతున్న అభివృద్ధి పనులపై అటవీ సంరక్షణాధికారి మహ్మద్ దివాన్, జూ క్యూరేటర్ మంగమ్మను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పక్కాగా చేపట్టడంతో పాటు, వృక్ష, జంతుజాలం పెంపొందించడానికి కృషి చేయాలని, జంతు సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ సంర్భంగా అధికారులు జూలో చేపట్టనున్న పలు ప్రాజెక్టులపై ఎంపీకి వివరించారు. జూ అభివృద్ధికి పలు కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలతో చర్చించి ఆయా కంపెనీల సీఎస్ఆర్ నిధులు మంజూరేచేసేలా కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. అనతరం యానిమాల్ కీపర్‌ల సమస్యలను తెలుసుకున్నారు. సందర్శకులతో ముచ్చటించారు. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మరిన్ని సౌకర్యాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జూలో జంతువుల దత్తత కార్యక్రమాన్ని ప్రశంసించారు. అసిస్టెంట్ క్యూరేటర్లు గోపి, గోపాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే సింహగిరి ఘటన

» ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ » సంఘటన స్థలాన్ని పరిశీలించిన వైసీపీ నేతలు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు

సింహాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి) : చందనోత్సవం రోజున సింహగిరిపై గోడ కూలిన సంఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యమే కనిపిస్తోందని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఇతర వైసీపీ నేతలతో కలిసి గురువారం సింహగిరిపై గోడకూలిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యం, అవగాహనా లోపంతో జరిగిందన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున తిరుమలలో, చందనోత్సవంలో సింహగిరిపై భక్తులు మృతి చెందడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యమేనన్నారు. మాజీ ఎమ్మెల్యేలు అదీప్‌రాజ్, కరణం ధర్మశ్రీ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, జియ్యాని శ్రీధర్, పేడాడ రమణి, ఈశ్వరరావు, వరంబాబు, సత్తిబాబు, అదిరెడ్డి, పాల్గొన్నారు.

ఎండీయూ వాహనాల తనిఖీ



వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అన్ని చౌక డిపోల పరిధిలో గురువారం నుంచి బియ్యం కార్డుదారులకు సరకుల పంపిణీ ప్రారంభమైంది. దీంతో సర్కిల్-1 చెంగలరావుపేటలో ఎండీయూ ద్వారా సరకుల పంపిణీని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి భాస్కరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈపోస్ మిషన్‌ను పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని వీధులకు సరకులు అందజేయాలని ఆదేశించారు.

రెండు సొసైటీలకు పర్సన్ ఇన్‌చార్జుల గడువు పొడిగింపు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మధురవాడ, కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జుల పదవీకాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విశాఖ డివిజనల్ సహకార అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉన్న ఎం.రమేష్‌బాబు మధురవాడ సొసైటీకి, ఎస్ఎస్ఎస్ చంద్రశేఖర్ కొత్తపాలెం సొసైటీకి పర్సన్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. వీరి పదవీకాలం ఈ ఏడాది అక్టోబరు 30వ తేదీ వరకూ పొడిగించారు. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గత ప్రభుత్వం రాజకీయ పార్టీ ప్రతినిధులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించింది. గత ఏడాది కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాజకీయ పార్టీ ప్రతినిధులను తప్పించి సహకార శాఖ అధికారులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించింది. ఈ క్రమంలో గత ఏడాది నవంబరు 30న మధురవాడ, కొత్తపాలెం సొసైటీలకు అధికారులను నియమించింది. వారి పదవీకాలం బుధవారంతో ముగియడంతో మరో ఆరు నెలలు పొడిగించింది.

ఈపీడీసీఎల్ పరిధిలో 10 వేల సోలార్ ప్లాంట్లు


» సీఎండీ పృథ్వీతేజ్



సీతమ్మధార, మే 1, (ఆంధ్రజ్యోతి): ఈపీడీసీఎల్ పరిధిలో పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, రికార్డు సృష్టించామని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాయంతో సబ్సిడీపై గ్రిడ్ కనెక్టెడ్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను అందిస్తున్న పీఎం సూర్యఘర్ పథకానికి అద్భుత స్పందన వస్తోందన్నారు. ఇప్పటివరకు 33,556 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన పదివేల ప్లాంట్లను గృహ వినియోగదారులకు ఏర్పాటు చేయడం ద్వారా రూ.77 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఈ పథకంలో భాగంగా కిలో వాట్ సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాలనుకొనే వారికి ఇంటి పైకప్పుపై కనీసం 100 చదరపు అడుగుల స్థలం ఉండాలన్నారు. వారికి రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలో వాట్లకు గరిష్ఠంగా రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నామని వివరించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఈఎంఐ పద్ధతిలో తక్కువ వడ్డీకి బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. పీఎం సూర్యఘర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకొని, ఎంపానల్ అయిన 347 మంది వెండర్లలో నచ్చిన వారి వద్ద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.

బాలల్లో జ్ఞాపకశక్తి పెరుగుదలకు కళలు దోహదం

» కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ ఆచార్య హరిరామమూర్తి



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న హరిరామమూర్తి తదితరులు

పెదవాల్తేరు, మే 1 (ఆంధ్రజ్యోతి) : బాలల్లో జ్ఞాపశక్తి పెరగడానికి సాంస్కృతిక కళలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ కూచిపూడి కళాకారులు కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ ఆచార్య హరిరామమూర్తి పేర్కొన్నారు. గురువారం ఈస్టు పాయింట్ కాలనీలో గల ఎంఎల్‌బీటీ పాఠశాలలో జరిగిన 37వ బాలల విజ్ఞాన వికాస శిక్షణా శిబిరాన్ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాల్యం నుంచి లలిత కళల పట్ల చిన్నారులకు తర్ఫీదు ఇస్తే ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సాధారణ విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. 1000 ఏళ్ల కూచిపూడి వారసత్వాన్ని బాలలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. నేటి సాంకేతిక యుగంలో సెల్‌ఫోన్లు, టీవీల వంటివాటికి బంధీలవుతున్న బాలలకు ఇలాంటి శిబిరాల వల్ల చక్కని అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ శిబిరంలో లలిత కళలు నృత్యం, చిత్రలేఖనం, భగవద్గీత, భాగవతం, విష్ణు సహస్రనామం కథలు తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ శిబిరం మే 31 వరకూ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌కె.మధురవాణి, దక్షిణామూర్తి, కామేశ్వరరావు, రాజు గణపతి పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **హిట్** : జగదాంబ, సంగం, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

● **రెట్రో** : మెలోడి, శరత్, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి)

● **అర్జున్ సన్నాఫ్ వైజయంతి** : సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

● **ఓదెల-2** : శ్రీలీలామహల్, సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)

● **కోర్ట్** : వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 16, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 26, పచ్చిమిర్చి 24, కాకరకాయలు 34, బీరకాయలు 34, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 26, క్యాబేజి 14, క్యారెట్ 30 దొండకాయలు 26, బంగాళ దుంపలు 17, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది)44, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 52, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 26, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడ దుంపలు 34, కంద 80, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 30, క్రపెండలం 18, మామిడి అల్లం 48, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	445
విజయనగరం	449
శ్రీకాకుళం	449

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	115
లైవ్ ధర	135
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250

సింహాచలేశుడి ఒలుపు చందనం 97 కేజీలు

సింహాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి): అప్పన్న స్వామి ఒలుపు చందనం 97 కిలోలు వచ్చినట్టు ఏఈఓ ఎన్.ఆనందకుమార్ వెల్లడించారు. ఏడాది పొడవునా స్వామివారికి పైపూతగా ఉండి ప్రత్యేక పూజలను అందుకోవడంతో ఒలుపు చందనాన్ని భక్తులు మహాప్రసాదంగా భావిస్తారు. ఈ చందనాన్ని ప్యాకెట్లుగా త్వరలోనే సింహగిరిపై ప్రత్యేక కౌంటర్ల ద్వారా భక్తులకు విక్రయించనున్నట్టు ఏఈఓ ప్రకటించారు. చందనం ప్యాకెట్ ధర, బరువు వివరాలను త్వరలో వెల్లడిస్తామన్నారు.

యువకుడి ఆత్మహత్య

సీతంపేట, మే 1, (ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలం కావడంతో మనస్తాపానికి గురై యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని అక్కయ్యపాలేనికి చెందిన కొణతాల లోక్ నరేంద్ర (29) కారు డ్రైవర్. ఇటీవల ఓఅమ్మాయిని ప్రేమించాడు. ఈ విషయం ఇంట్లో చెప్పాడు ఈలోగా ఆ అమ్మాయికి మరో సంబంధం కుదిరింది. దీంతో రెండిళ్లలో గొడవలు జరిగి పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. ప్రేమించిన అమ్మాయి దక్కదనే మనస్తాపంతో గురువారం నరేంద్ర ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకున్నాడు. సీఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): రైల్లో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది పట్టుకుని 11 కిలోల గంజాయి సంచులను స్వాధీనం చేసుకున్నారు. ప్లాట్‌ఫామ్‌లపై తనిఖీలు చేస్తుండగా ఉత్తరప్రదేశ్‌కు ఆసిఫ్ గంజాయితో పట్టుబడ్డాడని, కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామన్నారు.

జనసేన సభ్యత్వ కార్డులు పంపిణీ

మహారాణిపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 29వ వార్డులో జనసేన నాయకుడు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు గురువారం సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ప్రమాద బీమా ఉంటుందన్నారు.

'పీఎఫ్ సమస్య పరిష్కరించాలి'

మహారాణిపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యలను పరిష్కరించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఐక్య వేదిక డిమాండ్ చేసింది. గురువారం పీఆర్‌టీయూ, ఎస్‌టీయూ నాయకులు డి.గోపీనాథ్, ఇమంది పైడిరాజు, తదితరులు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎఫ్ సొమ్మును ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయడంతో రుణాలను త్వరితగతిన అందించాలని కోరారు.

ప్రత్యేక రైళ్లకు అదనపు కోచ్‌లు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): వేసవి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు రైళ్లకు తాత్కాలికంగా అదనపు కోచ్‌లు జత చేస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఈనెల 4 నుంచి 25 వరకు విశాఖ-బెంగళూరు ప్రత్యేక రైలుకు (08581) ఒక థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, బెంగళూరు-విశాఖ రైలుకు (08582) ఈనెల 5 నుంచి 26 వరకు ఒక థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, విశాఖ-కర్నూలు సిటీ రైలుకు (08545) ఈనెల ఆరు నెంచి 27 వరకు థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, కర్నూలు సిటీ-విశాఖ రైలుకు (08546) ఈనెల ఏడు నుంచి 28 వరకుథర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, విశాఖ-చర్లపల్లి రైలుకు (08579) ఈనెల 2 నుంచి 30 వరకు థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్, చర్లపల్లి-విశాఖ ప్రత్యేక రైలుకు (08580) ఈనెల మూడు నుంచి 31 వరకు థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్ జత చేశామన్నారు.

రేపటి నుంచి గ్రూప్ 1 మెయిన్స్

మహారాణిపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల మూడో తేదీన ప్రారంభం కానున్నాయి. ఆనందపురం ఏక్యూజే సెంటర్, మధురవాడలోని సాంకేతిక ఇనిస్టిట్యూట్‌లో ఈనెల 9వ తేదీవరకు జరగనున్నాయని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు జాయింట్ కలెక్టర్‌ను కో ఆర్డినేటింగ్ ఆఫీసర్‌గా నియమించారు. అభ్యర్థులను ఉదయం 8.30 నుంచి 9.45 గంటలలోగానే అనుమతిస్తారని, ఆ తరువాత అవకాశం ఉండదన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూమ్ 0891 2590100, 0891 2590102 నంబర్లకు అభ్యర్థులు తమ సమస్యలను తెలియజేవచ్చునని వివరించారు.

సవరణ

ది.30-4-2025 ఆంధ్రజ్యోతి దిన పత్రిక నందు ది కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లి.నెం.సి.750 విశాఖపట్నం బ్రాంచ్‌కి సంబంధించిన SARFAESI యాడ్ నందు రిజర్వు ధర రూ.లు నందు రూ.3,67,00,000/- గాను, రూ.3,67,00,00 ప్రచురించబడినది. రూ.3.67,00,000/-గా చదువుకోగలరు.

ఆధీకృత, అధికారి
ది.కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్.బ్యాంక్

అసంపూర్తిగా సామాజిక భవన నిర్మాణం

- నిధులు చాలకపోవడమే కారణం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- శ్రీనివాసనగర్ వాసుల అసంతృప్తి


శ్రీనివాసనగర్‌లో అసంపూర్తిగా నిలిచిన సామాజిక భవనం

అక్కయ్యపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 43వ వార్డు శ్రీనివాసనగర్‌లో ప్రజారోగ్య కేంద్రం మేడపై అదనపు అంతస్తు నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గ్రౌండ్ ఫ్లోర్ ప్రజారోగ్య కేంద్రం, మొదటి అంతస్తు సచివాలయాలున్నాయి. రెండో అంతస్తు నిర్మించి అందులో ఆర్పీలు సమావేశాలు, కల్యాణ మండపం కోసం నిర్వహిస్తామని గతంలో ప్రకటించారు. ఇప్పటివరకూ రూ.38 లక్షలు ఖర్చు చేశారు. పిల్లర్లు, స్లాబ్ వేసి పనులు నిలిపివేశారు. నిధులు చాలకపోవడమే దీనికి కారణమని పలువురు చెబుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఈ భవనంపై అదనపు అంతుస్తు నిర్మించేందుకు శంకుస్థాపన జరిగింది. ఆ తర్వాత భవన నిర్మాణాన్ని కొంత నిర్మించి మిగతాది వదిలేశారు. మిగతా భాగాన్ని మళ్లీ నిర్మించేందుకు నిధులు కేటాయించాలని జీవీఎంసీ కమిషనర్‌ను కోరినట్టు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ తెలిపారు. ఆ నిధులు మంజూరైన వెంటనే ఈ నిర్మాణం పునః ప్రారంభిస్తామని తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని స్థానికులు కోరుతున్నారు.

అమరావతితో ఆంధ్రుల కల సాకారం

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ


సమావేశంలో మాట్లాడుతున్న గండి బాబ్జీ, టీడీపీ నాయకులు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా శుక్రవారం అమరావతి రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభమవుతున్నాయని దీంతో ఆంధ్రుల కల నిజమవనున్నదని ఏపీ కోఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి అనేక వసతులతోపాటు గ్రీన్ సిటీగా రూపుదిద్దుకుంటుందన్నారు. దేశంలో తొలిసారిగా సౌరవిద్యుత్ వినియోగించుకునేలా నిర్మిస్తారన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తంచేశారు. సుమారు లక్ష కోట్లతో అమరావతి నగరం ఆవిష్కృతమవుతుందన్నారు. వైసీపీ పాలనలో మాజీ సీఎం జగన్ అమరావతిపై విషం కక్కారన్నారు. దొంగలను ఉసిగొల్పి అక్కడి నిర్మాణ సామగ్రిని ఎత్తుకుపోయేలా ప్రోత్సహించారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల చిచ్చుపెట్టారన్నారు. ప్రస్తుతం కేంద్ర సహకారంతో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు శరవేగంగా దూసుకుపోతోందన్నారు. సమావేశంలో టీడీపీ ఉత్తరాంధ్ర జోన్ మీడియా కో ఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మినేని మోహన్, నగర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జయరాజ్ జాన్ పాల్గొన్నారు.

సింహగిరిపై ఘటన దురదృష్టకరం

- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్


మాట్లాడుతున్న మూర్తియాదవ్

సీతంపేట, మే 1, (ఆంధ్రజ్యోతి): క్లౌడ్ బరస్ట్ కారణంగా సింహాచలంలో బుధవారం భారీ వర్షం కురిసిందని, దీంతో సింహగిరిపై వర్షం నీరు కింది భాగానికి ప్రవహించిందని, ఈ క్రమంలో రూ.300 క్యూలైన్ దగ్గర గోడ కూలిపోవడంతో ఏడుగురు మృతి చెందారని, ఇది దురదృష్టకర పరిణామమని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. గురువారం పౌర గ్రంథాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సింహాచలం కొండపై అభివృద్ధి పనులు 'ప్రసాద్' పథకం కింద చేపట్టారని, ఈ స్కీమ్ పర్యాటకశాఖ ఆధీనంలో ఉంటుందన్నారు. కొండ మీద అభివృద్ధి పనులు పర్యాటక శాఖాధికారి కె.రమణ పర్యవేక్షిం చారని, కూలిపోయిన గోడ కూడా పర్యాటకశాఖ ఇంజనీర్ల ఆధ్వర్యంలోనే నిర్మించిందన్నారు. ఈ సంఘటనకు కారణమైన వారందరిపై చర్యలు చేపట్టాలన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఇప్పటికే పరిహారం ప్రకటించిందని చెప్పారు.

120 మందికి వైద్య పరీక్షలు

అక్కయ్యపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 42వ వార్డు రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీసాయి ధ్యానమందిరంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.. ఈ మేరకు ఓమ్ని గిగ్గల్స్ ఆస్పత్రి, వాసన్ ఐ కేర్ సుమారు 120 మందికి బీపీ, షుగర్, నేత్ర పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు. అలాగే అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, ఆస్పత్రుల ప్రతినిధులు చంటి, ఉదయ్, గోవింద్, నరేష్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో ముందుకు సాగుదాం


కార్యక్రమంలో పాల్గొన్న ఐఎఫ్‌టీయూ నాయకులు

అల్లిపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): మేడే స్ఫూర్తితో కార్మికవర్గం ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. జ్ఞానాపురం, అల్లిపురంలో మే డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సీపీఐ కార్యాలయంలో జేవీ ఎర్ర జెండాను ఎగురవేశారు. జ్ఞానాపురంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. అంతకుముందు కార్మికులు కంచరపాలెం మెట్ట నుంచి జ్ఞానాపురం వరకు ర్యాలీ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు చేయాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఎం. వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంకీర్తనా వైభవం పుస్తకం ఆవిష్కరణ


సంకీర్తనా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

డాబాగార్డెన్స్, మే 1 (ఆంధ్రజ్యోతి): ముత్యమాంబ ఆలయ ఆవరణలో జగద్గురు ఆదిశంకరాచార్యుల 1136వ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనిక సంస్థ అధినేత డి.శివకుమార్ సారథ్యంలో వేంకటేశ్వరస్వామి అష్టోత్తర గోవిందనామాలు, తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత విశేషాలతో రూపొందించిన 'సంకీర్తనా వైభవం' పుస్తకాన్ని డాక్టర్ సందీప్ ఆవిష్కరించారు. అనంతరం ఆధ్యాత్మిక వేత్త ఎంవీ రాజశేఖర్ మాట్లాడుతూ ఈశ్వరాంశతో అవతరించి పాదయాత్రలో ఈశ్వరతత్వాన్ని, అద్వైత సిద్ధాంతాన్ని చాటిచెప్పిన ఘనత ఆది శంకరాచార్యులవారికే దక్కుతుందన్నారు. డా.సందీప్ మాట్లాడుతూ సంకీర్తనా వైభవం వంటి పుస్తకాల వల్ల ఆధ్యాత్మికభావన అలవడుతుందన్నారు. కార్యక్రమంలో ఎం.నాయుడు, హేమ లావణ్య, సాహితి, రాజేశ్వరి, నరీనా తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో ఘనంగా ఎంసీవో స్వర్ణోత్సవం


స్వర్ణోత్సవంలో డీఆర్‌ఎం లలిత్ బొహ్రా, కమోడోర్ ఫెర్నాండెజ్, అధికారులు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : విశాఖ రైల్వే స్టేషన్‌లో మూవ్‌మెంట్ కంట్రోల్ ఆఫీసు (ఎంసీవో) స్వర్ణోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. భారత సాయుధ దళాల సిబ్బంది, అలాగే సాయుధ దళాల సిబ్బందిపై ఆధారపడిన వారికి హెల్ప్ డెస్క్ పని చేస్తున్న ఎంసీవోను ప్రారంభించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా స్వర్ణోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ హెల్ప్ డెస్క్ డిఫెన్స్ కోటా కింద రైలు రిజర్వేషన్ సహాయం, సాయుధ దళాల నియామకాల సమయంలో రిపోర్టింగ్ పాయింట్‌గా పనిచేస్తుంది. విశాఖ రైల్వే స్టేషన్‌లో జరిగిన స్వర్ణోత్సవానికి డీఆర్‌ఎం లలిత్ బొహ్రా, కమోడోర్ ఎల్ఎం.ఫెర్నాండెజ్, వీఎస్ఎం డైరెక్టర్ జనరల్ వర్మ, కమాండర్ అశోక్ గొట్టాపు, లాజిస్టిక్ ఆఫీసర్ రణ్ విజయ్, వాల్తేరు రైల్వే ఏడీఆర్ఎంలు మనోజ్‌కుమార్ సాహు, ఇ.శాంతారామ్, సాయుధ దళాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సామాజిక పింఛన్లు పంపిణీ


పింఛను అందిస్తున్న కార్పొరేటర్ వీరారావు


పింఛను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కార్తీక్


పింఛన్ అందిస్తున్న కార్పొరేటర్ గోవింద్

అక్కయ్యపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 27వ వార్డులోని వివిధ సచివాలయాల పరిధుల్లో అడ్మిన్లు, కార్యదర్శుల ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగులు, వృద్ధాప్య, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు గొలగాని వీరారావు బుజ్జి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే 2023, డిసెంబరు 1 నుంచి 2024, అక్టోబరు 31 మధ్యకాలంలో భర్త పింఛన్ పొందుతూ మృతి చెంది ఉంటే సంబంధిత పింఛన్‌దారుడి భార్య మరణ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి పింఛన్ పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయాల కార్యదర్శులు సురేష్, మురళి, అనిల్, గౌరి, టీడీపీ వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మీశివప్రసాద్, మజ్జి వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

54వార్డులో...

కంచరపాలెం: జీవీఎంసీ 54వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి నేతలు గురువారం ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. టీడీపీ వార్డు అధ్యక్షుడు కుట్టా కార్తీక్, సచివాలయ సిబ్బంది శంకర్, కుమార్, గోవింద్, కిశోర్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. జీవీఎంసీ 48వ వార్డులో ఇంటింటికీ పింఛన్లను వార్డు కార్పొరేటర్ గంకల కవిత అందజేశారు. కార్యక్రమంలో గంకల అప్పారావు పాల్గొన్నారు.

25వ వార్డులో...

సీతంపేట, మే 1, (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 25వ వార్డు సీతంపేట ప్రాంతంలో కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ పింఛన్ల పంపిణీ చేపట్టారు. వార్డులోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందచేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇసురపు వెంకటలక్ష్మీ, సీనియర్ నాయకులు, సచివాలయం సెక్రటరీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన ఔషధి కేంద్రం ప్రారంభం


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీతంరాజు సుధాకర్

సీతమ్మధార, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 24వ వార్డు నక్కవానిపాలెం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గల రోడ్డులో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి జనరిక్ మందుల దుకాణాన్ని టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ ప్రారంభించారు. తక్కువ ధరలో మందులు అందించేందుకు ప్రధాని మోదీ ఆశయాన్ని అనురించి శ్రీనివాస్, లక్ష్మి ఈ దుకాణాన్ని ఏర్పాటు చేశారన్నారు. కేంద్రప్రభుత్వం నేరుగా తక్కువ ధరలకు మందులు అందజేస్తుందన్నారు.

నగరంలో వర్షం


సుజాతనగర్‌లో కురుస్తున్న వర్షం

నగరంలో గురువారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచీ ఎండవేడి, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఉపశమనం కలిగించింది. రాత్రి 11.30 గంటల తరువాత భారీ గాలులతో కూడిన వర్షం కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. - విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి


కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న వాకర్లు

అక్కయ్యపాలెం, మే 1 (ఆంధ్రజ్యోతి): పహ ల్గాంలో జరిగిన ఉగ్ర దాడి మృతులకు గురువారం సాయంత్రం రైల్వే న్యూ కాలనీలో బీజేపీ 42వ వార్డు అధ్యక్షుడు గురుగోవింద్ సింగ్ ఆధ్వర్యంలో వాకర్లు 30 అడుగుల జాతీయ పతాకం, కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గురుగోవింద్ సిం గ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో పాటు ఆయన తీసుకుంటున్న నిర్ణయాలకు బాసటగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో రైల్వే న్యూ కాలనీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, నిర్మల స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఆద్యంతం గందరగోళం

... 5వ పేజీ తరువాయి

ఒకరు ఇక్కడే అనేక సంవత్సరాలు ఈఓగా పనిచేసి ప్రస్తుతం దేవదాయ శాఖ ఇన్‌చార్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్న రామచంద్రమోహన్, మరొకరు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు. వారికి ఉత్సవాల నిర్వహణలో అపార అనుభవం ఉంది. కమిషనర్ కూడా గత వారం రోజులుగా ఇక్కడే ఉండి అన్నీ చూసుకుంటున్నారు. ఇంత పెద్ద ఉత్సవాలు ఒకరిద్దరి చేతులు మీదుగా కాకుండా ఎక్కువ మంది బాధ్యతలు పంచుకొని ఉంటే బాగుండేదని, ఈఓ త్రినాథ్‌కు సెలవు ఇవ్వకుండా ఉండాల్సిందని సీనియర్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించినా క్షేత్రస్థాయిలో ఉండి చూసుకోవలసింది దేవదాయ శాఖ అధికారులే కావడం వల్ల ఇప్పుడు నింద వారిపైనే పడింది. ప్రభుత్వం నలుగురు మంత్రులతో కమిటీని నియమించింది. వారంతా ఒకసారి సమావేశం నిర్వహించారు. ఆ తరువాత అన్నీ హోం మంత్రి వంగలపూడి అనితే చూసుకున్నారు. ప్రమాద ఘటన జరిగిన తరువాత రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇప్పటివరకూ కనిపించలేదు. అనగాని సత్యప్రసాద్ స్వామి దర్శనం చేసుకొని వెళ్లిపోయారు. ఎవరూ తమకు పట్టని వ్యవహారంలానే భావించారు. సహాయక చర్యల నుంచి మృతదేహాలకు పోస్టుమార్టం వరకూ హోం మంత్రి అనిత దగ్గరుండి చూసుకున్నారు. భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అడపాదడపా వెళ్లి ఏర్పాట్లను అడిగి తెలుసుకుంటూనే ఉన్నారు. ఇక ఎంపీ ఎం.శ్రీభరత్‌కు ఈ ఉత్సవ ఏర్పాట్లలో భాగస్వామ్యమే కల్పించలేదు. ఆయన్ను ఏ సమావేశానికీ ఆహ్వానించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇంజనీర్ల ఇష్టారాజ్యం

... 5వ పేజీ తరువాయి

వచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఉన్నతాధికారులంతా ఆ కోవకు చెందినవారే. దేవస్థానం టెండర్ల ద్వారా పిలిచే పనులకు అసలు ఖర్చు కంటే రెండు రెట్లు అధికంగా అంచనా వ్యయం రూపొందిస్తారు. వాటిని లెస్‌కు ఇచ్చామని చెబుతారు. ఆ పనులు చేయడం వల్ల కాంట్రాక్టర్లకు 30 శాతం మిగులుతుంది. అందుకే ఇక్కడి పనులకి ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తారు.

అసలు కంటే కొసరు ఎక్కువ

దేవస్థానంలో నిర్మాణాల ద్వారా వచ్చే కమీషన్లు కంటే ఉత్సవాల సమయంలో చేపట్టే పనుల ద్వారా ఇంజనీరింగ్ అధికారులకు బాగా గిట్టుబాటు అవుతుంది. పెండాళ్లు, క్యూలైన్లు, లైటింగ్, ప్రసాదాల తయారీ వంటి పనుల్లో ఎక్కువ మిగులుతుంది. అందుకే ఇక్కడే పనిచేయడానికి వారు ఇష్టపడతారు. తాజాగా నిర్వహించిన చందనోత్సవంలో వీవీఐపీలకు ఏసీ బస్సులు, ఇన్నోవా కార్లు నడుపుతామని టెండర్లు పిలిచి 24 గంటల ముందు నచ్చిన వారికి కాంట్రాక్టు ఇచ్చుకున్నారు. రెగ్యులర్‌గా వాహనాలు సమకూర్చే వారిని కాదని వేరే వారికి అప్పగించారు. ఈ కాంట్రాక్ట్‌లోనే వారికి రూ.లక్షలు మిగిలిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఉత్సవం ద్వారా ఇంజనీరింగ్ విభాగానికే కమీషన్ల రూపంలో రూ.లక్షలు ముట్టాయని ప్రచారం జరుగుతోంది.

ఆ పనుల్లో వైసీపీ కాంట్రాక్టర్

ప్రసాద్ పథకం కింద చేపట్టిన పనులను అనంతరావు అండ్ కో సంస్థ దక్కించుకుంది. కాంట్రాక్టర్ పేరు లక్ష్మణరావు. ఈ పనుల్లో కొన్నింటిని సబ్ లీజుకు ఇచ్చారు. వాటిని వైసీపీ కార్పొరేటర్ ఒకరు చేస్తున్నారు. తాజాగా జరిగిన ఘటనలో వైసీపీ వారి హస్తం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది.

ల్యాబ్ రిపోర్ట్ లేకుండానే తదుపరి పనులు

కాంట్రాక్టర్లు చేసిన పనులను ఇంజనీరింగ్ అధికారులు శాంపిల్ తీసి లేబరేటరీ టెస్ట్‌కు పంపించాలి. నివేదిక ఆధారంగా తదుపరి పనులు కొనసాగించాలి. కానీ జోడుభద్రాలు వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, మెట్లకు సంబంధించిన నమూనాలు పరీక్షకు పంపలేదు. ఆ తరువాత అక్కడే మరికొన్ని పనులు అదే కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఈ వ్యవహారంలో ఎవరిపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

4న నీట్

... 5వ పేజీ తరువాయి

విభాగం, ఇంజనీరింగ్ మెయిన్ బిల్డింగ్, న్యూక్లాస్‌రూమ్ కాంప్లెక్స్, ఇంజనీరింగ్ కళాశాలలో అల్గారిథమ్ భవనం, సివిల్ ఇంజనీరింగ్ విభాగాల్లో కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఇంకా తాటిచెట్లపాలెంలో 'ఆంధ్రజ్యోతి' కార్యాలయం వెనుక ఉన్న కేంద్రీయ విద్యాలయం (వాల్తేర్), మల్కాపురం గాంధీగ్రామ్, మర్రిపాలెం, ఎన్ఏడీ, ఉక్కునగరాల్లోని కేంద్రీయ విద్యాలయాల్లో కేంద్రాలు ఏర్పాటుచేశారు.

దుకాణాలకో దండం!

... 5వ పేజీ తరువాయి

అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి స్వస్తి పలికి నిర్ణీత ధర నిర్ణయించి, దరఖాస్తులు ఆహ్వానించి, లాటరీ ద్వారా దుకాణాలు కేటాయిస్తే మేలని వ్యాపారులు సూచిస్తున్నారు. దీనివల్ల అనారోగ్యకరమైన పోటీ తప్పుతుందంటున్నారు. వీఎంఆర్‌డీఏ వ్యాపార సంస్థలా మారడం, ఉద్యోగులు సొంత ప్రయోజనాలు చూసుకోవడంతో కనీస ఆదాయం రాకపోవడమే కాకుండా, రూ.లక్షల్లో అద్దె ఎగ్గొట్టే వారి సంఖ్య పెరుగుతోంది.

నగరంలో వీఎంఆర్‌డీఏకు చెందిన అనేక వాణిజ్య సముదాయాల్లో పదుల సంఖ్యలో దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు తగు నిర్ణయం తీసుకుని, వేలం ప్రక్రియను పక్కనబెట్టి నిర్ణీత ధరకు అద్దెకు ఇస్తే దుకాణాలకు డిమాండ్ పెరగడంతో పాటు, సంస్థకు భారీగా ఆదాయం సమకూరుతుంది.

భీమిలి బీచ్‌రోడ్డులో యూనిటీ మాల్

... 5వ పేజీ తరువాయి

థియేటర్లు, రిటైల్ స్టోర్లు, రెస్టారెంట్లు, రిక్రియేషన్ జోన్, ఫిట్‌నెస్ సెంటర్, బ్యాంకు శాఖలు, ఫర్నిచర్ స్టోర్లు ఉంటాయి. వన్ డిస్ట్రిక్టు వన్ ప్రొడక్టు, దేశంలో తయారుచేసే చేతివృత్తులు ఈ మాల్‌లో విక్రయిస్తారు. ఉదాహరణకు ఏటికొప్పాక బొమ్మలు, ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాలు, ఈశాన్య భారతంలో చేతివృత్తి ఉత్పత్తులు వంటివి ఇక్కడ అమ్మనున్నారు. దేశీయంగా భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తులకు ప్రోత్సాహం, పర్యాటం అభివృద్ధి పీఎం ఏక్తా మాల్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని చేనేత, జౌళి శాఖ అధికారులు పేర్కొన్నారు.

అక్రమంగా డీజిల్ నిల్వ

... 5వ పేజీ తరువాయి

పెట్రోల్ బంకుల నిర్వాహకులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆటోనగర్‌లోని గోడౌన్‌పై విజిలెన్స్ అధికారులు గురువారం దాడి చేయగా 20 వేల లీటర్ల డీజిల్ లభ్యమైంది. దానిని ఎక్కడి నుంచి కొనుగోలు చేశారనే దానిపై సరైన ఆధారాలు చూపలేదు. అలాగే గోడౌన్‌కు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, జీఎస్‌టీ సర్టిఫికెట్ కూడా లేదని గుర్తించారు. డీజిల్‌ను దొంగచాటుగా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి తక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. దీంతో జీఎస్టీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు వచ్చి రూ. పది లక్షలు జరిమానా విధించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు 6ఏ కేసు నమోదుచేశారు.


ప్రత్యేక అలంకరణలో గోపీజనవల్లభస్వామి

ఘనంగా గోపీజనవల్లభస్వామి ఆలయ వార్షికోత్సవం

వేపగుంట, మే 1 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 98వ వార్డు భరత్‌నగర్ సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహనగర్‌లో కొలువుదీరిన శ్రీగోపీజనవల్లభస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు స్వామివారికి ఆవుపాలతో అభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజాది కార్యక్రమాలను చేపట్టారు. శాంతిగీత భగవద్గీత యజ్ఞాన్ని వేద మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

అస్వస్థతకు గురైన ఉక్కు ఉద్యోగిని పరామర్శించిన ఎంపీ


అస్వస్థతకు గురైన వెంకటేశ్వరరావుతో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్

ఉక్కుటౌన్‌షిప్, మే 1 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్-1 విభాగంలో బుధవారం జరిగిన గ్యాస్ లీకేజీలో తీవ్ర అస్వస్థతకు గురైన ఉద్యోగి వెంకటేశ్వరరావును నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఎంపీ ఎం.శ్రీభరత్ గురువారం పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకోవడంతో పాటు ధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

అగనంపూడి, మే 1 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి షిర్డీ సాయిబాబా ఆలయంలో షిర్డీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు సాయినాథున్ని నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించగా, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. సాయంత్రం భజనతో పాటు పలువురు భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు కొయ్య వెంకటరమణారెడ్డి, వ్యాసశర్మ, శంభుడు, రామారావు, సత్యలక్ష్మి, పంకజం, సూరీడమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **హిట్** : జగదాంబ, సంగం, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **రెట్రో** : మెలోడి, శరత్, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి)
- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి** : సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2** : శ్రీలీలామహల్, సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **కోర్ట్** : వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 16, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 26, పచ్చిమిర్చి 24, కాకరకాయలు 34, బీరకాయలు 34, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 26, క్యాబేజీ 14, క్యారెట్ 30 దొండకాయలు 26, బంగాళదుంపలు 17, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 44, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 52, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 26, క్యాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడదుంపలు 34, కంద 80, దేముడు చిక్కుడు 64, గోరుచిక్కుడు 30, బ్రకోలి 45, కూరపెండలం 26, నూల్‌కోల్ 34, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, కర్రపెండలం 18, బూడిదగుమ్మడికాయ 30, మామిడి అల్లం 48, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	445
విజయనగరం	449
శ్రీకాకుళం	449

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	115
లైవ్ ధర	135
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250


సింధియా కూడలిలో నిర్వహించిన మే డే వేడుకల్లో ఎమ్మెల్యే పి.గణబాబు, తదితరులు


ఉక్కు పరిపాలన భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీహెచ్ నరసింగరావు

మే డే స్ఫూర్తితో 'ఉక్కు'ను కాపాడుకుందాం

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు
- పలు ప్రాంతాల్లో రెపరెపలాడిన ఎర్ర జెండాలు

ఉక్కుటౌన్‌షిప్, మే 1 (ఆంధ్రజ్యోతి): మే డే స్ఫూర్తితో స్టీల్‌ప్లాంటును కాపాడుకునేందుకు పోరాటాలను మరింత ఉధృతం చేద్దామని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ పరిపాలన భవనం మార్గంలో గురువారం నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారుల ఆర్థిక విధానాల ద్వారా ప్రపంచ ఆర్థిక సంక్షోభం రోజురోజుకు మరింత తీవ్రతరం అవుతుందన్నారు. దీంతో అనేక పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 20న జరగనున్న కార్మిక సమ్మెలో అందరూ అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. సీఐటీయూ ప్లాంట్ గౌరవ అధ్యక్షుడు సీహెచ్ అయోధ్యరాం మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలతో పోరాటాలను మరింత తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రామస్వామి, వైటీ దాసు, రామారావు, బి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే గుర్తింపు యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, అధ్యక్షుడు కేఎస్ఎన్.రావు, ఇంటక్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మంత్రి రాజశేఖర్, బీఎస్.రాజు, పీవీ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.


భెల్ హెచ్‌పీవీపీ గుర్తింపు కార్మిక సంఘ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ

భెల్ హెచ్‌పీవీపీ గుర్తింపు కార్మిక సంఘ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న అధ్యక్షుడు బొండా బాబూరావు


గోపాలపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు


మే డే వేడుకల్లో భాగంగా శ్రీహరిపురంలో బాలికల కోలాటం..

గోపాలపట్నం: కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడవాడలా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర జెండాలను ఎగురవేశారు. ఇక్కడి సీఐటీయూ కార్యాలయంలో సీపీఎం, సిటూ నాయకులు జెండా ఆవిష్కరించారు. అనంతరం గోపాలపట్నం ప్రధాన రహదారిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు బలివాడ వెంకటరావు మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో కార్మికులందరూ తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడదామన్నారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు, ఐద్వా మహిళలు పాల్గొన్నారు.

పెందుర్తి: చినముషిడివాడ అంబేద్కర్‌నగర్‌లో మే డే వేడుకలను ఇఫ్టూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేశాక ర్యాలీ చేపట్టారు. ఇఫ్టూ జిల్లా కార్యదర్శి సీహెచ్ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే సీఐటీయూ పెందుర్తి జోన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.జగన్ మాట్లాడుతూ కార్మిక హక్కుల రక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఇందుకోసం ఈ నెల 20న జరగనున్న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పెందుర్తి నుంచి సుజాతనగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీనియర్ నాయకుడు అప్పలనాయుడు పతాకావిష్కరణ చేశారు. కార్మిక నాయకులు శంకరరావు, పద్మ, బి.రమణి, తదితరులు పాల్గొన్నారు. పెందుర్తి ఏరియా గిరిజన ఉద్యోగులు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు లకే చిట్టిబాబు, దాసరి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: మే డే సందర్భంగా శ్రీహరిపురం మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ వెనక ఉన్న జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఎర్ర జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం ఎప్పుడూ కార్మికుల పక్షానే పోరాడతుందన్నారు. అనంతరం కార్మికుల పిల్లల నృత్యాలు, కోలాట ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే ఏఐటీయూసీ నాయకులు శ్రీహరిపురంలోని జీవీఎంసీ ఆస్పత్రి వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. మల్కాపురం మహాలక్ష్మి థియేటర్ వద్ద ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్లు, క్లీనర్ల ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు.

సింధియా: పారిశ్రామిక ప్రాంతంలోని 40, 62, 63 వార్డుల్లో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందుస్థాన్ షిప్‌యార్డు టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సింధియా కూడలిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు విచ్చేసి జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. టీడీపీ అనుబంధ సంస్థ అయిన టీఎన్‌టీయూసీ కార్మికుల పక్షాన ఉంటూ వారి కోసం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ 40వ వార్డు అధ్యక్షుడు ఆర్ ఆర్ రాజు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. 63వ వార్డు చింతలలోవలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ గల్లా పోలిపల్లి (చిన్నా) పాల్గొన్నారు. కాకరలోవ, భగత్‌సింగ్ కూడళ్లలో ఎర్ర ఎండాలను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుడాల రాంబాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మజ్జిగ పంపిణీ చేశారు.

అగనంపూడి: ఇక్కడి సత్రం జంక్షన్‌లోని మహాత్మాగాంధీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చిత్తా రామారావు కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ప్రతినిధులు ఎన్.సోమునాయుడు, మోహన్, సుధాకర్, బాబూరావు, గిరి, తదితరులు పాల్గొన్నారు. అలాగే భ్రమరాంబ భవన కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో టీడీపీ 85 వార్డు అధ్యక్షుడు కర్రి దేశేంద్ర ఎర్రజెండాను ఎగురవేశారు. కార్మిక నాయకులు బి.సత్యనారాయణ, సన్యాసిరావు, బాబ్జీ, రమేశ్, అప్పారావు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట/ఎన్.ఎ.డి.జంక్షన్: వేపగుంట జోనల్ కార్యాలయ ఆవరణలో జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకలకు కార్మిక నేత పి.వెంకటరెడ్డి విచ్చేసి ఎర్ర జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ పాలనలో అనేక కార్మిక చట్టాలను రద్దు చేయడం దారుణమన్నారు. పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. అలాగే 52వ వార్డు పరిధి మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో ఆటో కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పాల్గొని జెండా ఎగురవేశారు. ఆటో యూనియన్ నాయకులు సూర్యనారాయణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: భెల్ హెచ్‌పీవీపీ, విశాఖ డెయిరీ, తదితర పరిశ్రమల్లో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. భెల్ హెచ్‌పీవీపీ గుర్తింపు కార్మిక సంఘ కార్యాలయం వద్ద జరిగిన యూనియన్ అధ్యక్షుడు బొండా బాబూరావు పతాకావిష్కరణ చేయగా, నాయకులు పీవీఎన్ రాజు, కొల్లి దేముడు, టి.భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే భెల్ సీఐటీయూ ఆధ్వర్యంలో సంస్థ మెయిన్ గేటు ఎదుట జరిగిన వేడుకల్లో సీనియర్ కార్మికుడు పి.శివరాం పతాకావిష్కరణ చేశారు. నాయకులు జీటీపీ ప్రకాశ్, ఎస్.జగన్నాథరావు, ఎస్.జ్యోతీశ్వరరావు, పి.కనకారావు, తదితరులు పాల్గొన్నారు. అక్కిరెడ్డిపాలెం, హరిజన జగ్గయ్యపాలెం శానిటరీ కార్యాలయాల వద్ద జీవీఎంసీ కార్మిక నాయకులు పతాకావిష్కరణ చేశారు.

పెదగంట్యాడ: ప్రపంచ కార్మికుల పండుగ మే డే అని టీఎన్‌టీయూసీ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి అన్నారు. పెదగంట్యాడలో నిర్వహించిన మే డే వేడుకల్లో ఆయన పాల్గొని జెండా ఎగురవేశారు. యూనియన్ అధ్యక్షుడు గుమ్మడి నరేంద్రకుమార్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంటులో టీఎన్‌టీయూసీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజనేయులు, రవికుమార్, చిన్నారావు, అప్పారావు, సునీల్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే గంగవరంలో జరిగిన మే డే వేడుకలో సీపీఐ రాష్ట్ర సమితి కంట్రోల్ కమిషన్ సభ్యుడు ఏజే స్టాలిన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యమవుతున్నాయన్నారు. నడుపూరు, పెదగంట్యాడ, చినగంట్యాడ, గంగవరాలలో ఆయన జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలో నాయకులు జి.ఆనంద్, శ్రీనివాస్, దుర్గారావు, అచ్యుతరావు, కృష్ణ, గణేశ్, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు పరిధి వడ్లపూడిలో ఉక్కు ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకల్లో కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్ని పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా, కార్మిక సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

హెడ్ కానిస్టేబుల్ నిజాయితీ

వెండి ఆభరణాలు, నగదుతో ఉన్న బ్యాగ్ పోగొట్టుకున్న మహిళకు అందజేత


మహిళకు నగదు, వెండి ఆభరణాలు ఉన్న హ్యాండ్ బ్యాగును అందజేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ

పెందుర్తి, మే 1 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై తనకు దొరికిన బ్యాగును బాధిత మహిళకు అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు పెందుర్తి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణ. వివరాలిలా ఉన్నాయి. విధి నిర్వహణలో ఉన్న హెచ్‌సీకి గురువారం సరిపల్లి సమీపంలో రోడ్డు పక్కన ఓ హ్యాండ్ బ్యాగ్ కనిపించింది. వెంటనే దానిని తీసుకుని సీఐ కేవీ సతీశ్‌కుమార్‌కు సమాచారాన్ని అందించారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్‌లో బ్యాగును అప్పగించారు. కాగా రొట్టెల వసంత అనే మహిళ ఆటోలో ఎస్.కోట నుంచి పెందుర్తి వస్తుండగా తన హ్యాండ్ బ్యాగ్ పోయిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందులో 21 తులాల వెండి ఆభరణాలు, రూ.4,500 నగదు ఉన్నట్టు పేర్కొన్నారు. దీంతో ఎస్ఐ దేముడు.. హెచ్‌సీ కృష్ణ అప్పగించిన బ్యాగును ఆమెకు చూపించడంతో అది తనదేనని తెలిపారు. అందులో వెండి ఆభరణాలు, నగదు ఉండడంతో హెచ్‌సీ కృష్ణ చేతుల మీదుగానే ఆమెకు బ్యాగును అందజేశారు. గంటల వ్యవధిలోనే పోగొట్టుకున్న తన బ్యాగు తనకు లభ్యం కావడంతో ఆ మహిళ ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. హెచ్‌సీ కృష్ణ నిజాయితీని సహచర సిబ్బంది అభినందించారు.

ఇంటక్ ప్లాంట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొమ్ము ప్రసాద్



కొమ్ము ప్రసాద్‌ను అభినందిస్తున్న నాయకులు, కార్మికులు

ఉక్కుటౌన్‌షిప్, మే 1 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ ఇంటక్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొమ్ము ప్రసాద్ నియమితులయ్యారు. స్టీల్‌ప్లాంటులో 1988లో విధుల్లో చేరిన ప్రసాద్ అంచెలంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారని, కార్మిక సంక్షేమానికి, సంస్థ ప్రగతికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గురువారం ప్లాంటులో జరిగిన అభినందన కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.


కార్యకర్తలకు కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

జనసేన పార్టీ గుర్తింపు కార్డుల పంపిణీ

పెందుర్తి, మే 1 (ఆంధ్రజ్యోతి): పెందుర్తి నియోజకవర్గంలోని క్రియాశీలక జనసేన కార్యకర్తలకు గుర్తింపు కార్డులను సుజాతనగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే, పార్టీ రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేశ్‌బాబు అందజేశారు. జనసేన సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే రెండో స్థానంలో పెందుర్తి నియోజకవర్గాన్ని నిలిపిన కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అయితి సింహాచలం, సేనాపతి సోమశేఖర్, పి.జగన్మోహనపాత్రుడు, కె.మధు, పి.పార్వతి, డీబీఎల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రెండు సొసైటీలకు పర్సన్ ఇన్‌చార్జుల గడువు పొడిగింపు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మధురవాడ, కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జుల పదవీకాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విశాఖ డివిజనల్ సహకార అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉన్న ఎం.రమేష్‌బాబు మధురవాడ సొసైటీకి, ఎస్ఎస్ఎస్ చంద్రశేఖర్ కొత్తపాలెం సొసైటీకి పర్సన్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. వీరి పదవీకాలం ఈ ఏడాది అక్టోబరు 30వ తేదీ వరకూ పొడిగించారు. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గత ప్రభుత్వం రాజకీయ పార్టీ ప్రతినిధులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించింది. గత ఏడాది కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాజకీయ పార్టీ ప్రతినిధులను తప్పించి సహకార శాఖ అధికారులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించింది. ఈ క్రమంలో గత ఏడాది నవంబరు 30న మధురవాడ, కొత్తపాలెం సొసైటీలకు అధికారులను నియమించింది. వారి పదవీకాలం బుధవారంతో ముగియడంతో మరో ఆరు నెలలు పొడిగించింది.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

పెందుర్తి, మే 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాలిమెరక పంచాయతీ పరిధి దువ్వపాలెంలో జలజీవన్ మిషన్ పథకం కింద వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు గురువారం సర్పంచ్ బొడ్డు వాణీప్రకాశ్ శంకుస్థాపన చేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను చేపట్టామని ఆమె పేర్కొన్నారు.


వై-జంక్షన్ నుంచి స్టీల్‌ప్లాంటుకు వెళ్లే రోడ్డులో వర్షపు నీటితో నిండిన భారీ గొయ్యి

రహదారి మధ్యలో భారీ గొయ్యి

తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు

గాజువాక, మే 1 (ఆంధ్రజ్యోతి): భారీ వాహనాలు, స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, ఇతర వాహనదారులతో నిత్యం రద్దీగా ఉండే రహదారి మధ్యలో భారీ గొయ్యి ప్రాణాంతకంగా మారింది. బుధవారం వేకువజామున కురిసిన భారీ వర్షానికి వై-జంక్షన్ నుంచి స్టీల్‌ప్లాంటుకు వెళ్లే రోడ్డులో ఉన్న ఈ గొయ్యి మొత్తం నీటితో నిండిపోవడంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏడాదిన్నరగా పరిస్థితి ఇలాగే ఉన్నా ఈ గొయ్యిని పూడ్చివేసి గోతులమయమైన ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాల్సిన స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ గొయ్యి మూలంగా తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గోతిని పూడ్చివేయాలని ఉక్కు కార్మికులతో పాటు స్థానికులు ఆందోళనలు చేసినా స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం కానీ జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నగరాభివృద్ధికి సహకరించండి

ఎంపీ శ్రీభరత్‌ను కోరిన మేయర్ పీలా శ్రీనివాసరావు


ఎంపీ శ్రీభరత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): నగరాభివృద్ధిలో జీవీఎంసీ చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని ఎంపీ శ్రీభరత్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం ఎంపీను ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆదర్శ పాలనతో ప్రజలకు మౌలిక వసతుల కల్పన, నగరాభివృద్ధిలో ప్రత్యేక ముద్రవేసుకోవాలని ఎంపీ ఆకాంక్షించారు.

మేయర్ పీలా శ్రీనివాసరావును కలిసిన 'బెహరా'

గోపాలపట్నం, మే 1(ఆంధ్రజ్యోతి): నగర మేయర్‌గా ఎన్నికైన పీలా శ్రీనివాసరావును మాజీ కార్పొరేటర్ బెహరా భాస్కరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మేయర్ చాంబర్‌లో 'పీలా'ను 92వ వార్డు జనసేన కార్యకర్తలతో పాటు బెహరా భాస్కరరావు కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం దుశ్శాలువాతో మేయర్‌ను సత్కరించారు.

సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన గణబాబు

గోపాలపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. 91, 92 వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులకు గురువారం ఆయన నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు, కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

మల్కాపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): ఆంగ్ల భాష పరిజ్ఞానం వల్ల మరిన్ని విషయాలను తెలుసుకోవచ్చని యువజన నాయకుడు శ్రీబాల అన్నారు. ఇక్కడి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో గురువారం ఆయన స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ఇంగ్లిష్ నేర్చుకోవడం వల్ల ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయని, ప్రపంచ జ్ఞానం పెరుగుతుందన్నారు. గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు.

గ్రీన్ షెల్టర్‌ను ఏర్పాటు చేశారు.. మూసేశారు!


గ్రీన్ షెల్టర్‌లోకి ఎవరు వెళ్లకుండా బెంచీలు, ముళ్లపొదలను అడ్డంగా పెట్టిన దృశ్యం

ఉక్కుటౌన్‌షిప్, మే 1 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ ప్రధాన మార్గం కాలేజీ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ షెల్టర్‌ను చూసి ప్రజలు అధికారుల తీరును తప్పుబడుతున్నారు. వేసవిలో ఎండ వేడిమి నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు గాను పలుచోట్ల అధికారులు గ్రీన్ షెల్టర్లను ఏర్పాటు చేశారు. అన్నీ వినియోగంలో ఉన్నా.. స్టీల్‌ప్లాంట్ కాలేజీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన షెల్టర్‌లోకి వెళ్లేందుకు అవకాశం లేకుండా అడ్డంగా ముళ్ల పొదలు, స్థానికంగా ఉన్న కాలేజీ నుంచి తెచ్చిన బల్లలు పెట్టారు. అలాంటప్పుడు ఇక్కడ ఎందుకు షెల్టర్‌ను ఏర్పాటు చేశారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

కొండవాలు ప్రాంతాన్ని పరిశీలించిన కార్పొరేటర్

ఎన్.ఎ.డిజంక్షన్ మే 1 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 90వ వార్డు పరిధి లక్ష్మీనగర్ కొండవాలు ప్రాంతంలో బుధవారం కురిసిన వర్షానికి ముంపునకు గురైన ఇళ్లను కార్పొరేటర్ బొమ్మిడి రమణ గురువారం పరిశీలించారు. ఇళ్ల ముందు పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను పారిశుధ్య సిబ్బంది తొలగించేలా చర్యలు చేపట్టారు. ఇళ్లలోకి వ్యర్థాలు చేరడంతో ప్రజలు పడిన ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాయం అందేలా చూస్తానన్నారు. అనంతరం ఇటీవల భర్త మృతి చెందిన పేరమ్మ అనే మహిళకు ఎన్టీఆర్ భరోసా కింద మంజూరైన పింఛన్‌ను కార్పొరేటర్ అందజేశారు. టీడీపీ నాయకుడు మాణిక్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.